

16లో...

## కేయూలో కౌన్సిలర్ల నియామకం కోసం చర్యలు

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 06, ఫిబ్రవరి 2026 16 పేజీలు

వీవీఐపీల వలలో మేడారం", "వనజాతర జగడంపై సీఎంఓ ఆరా" కథనాలకి

# కదిలిన అధికార యంత్రాంగం..

వార్తా కథనానికి స్పందన

క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు

మేడారంలో వీవీఐపి రహదారిని పరిశీలించిన అధికారి

ట్రాఫిక్ జామ్ కి కారణమైన అంశాలపై క్షేత్రస్థాయి విచారణ కి ఆదేశాలు

2028 జాతర నాటికి ఈ ఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు

ఫలారంలా పాసులు పంచలేమన్న మంత్రి సీతక్క

జాతరలో విచ్చలవిడిగా కనబడిన వీఐపీ,వీవీఐపీపాసుల సృష్టికర్త ఎవరు...?

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

మేడారం జాతరను కుదిపేసిన వీఐపీ,వీవీఐపీ పాసుల రగడతో ఏర్పడిన తీవ్ర ట్రాఫిక్ అంతరాయంతో వందలాది బస్సులు, లక్షల కొద్ది జాతరకు వచ్చిన భక్తులు 24 గంటలకు పైగా నరకయాతన అనుభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన పై ప్రభాతవార్త తమ క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన సమాచారాన్ని





2 లో..

వార్త ఎఫెక్ట్




వార్తలో ప్రచురితమైనక కథనాలు..



16 లో..

# ఎమ్మార్వో కార్యాలయంలో ఎఆర్ కానిస్టేబుల్ వీరంగం

ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ పై బండ బూతులు..

పోలీసోడితోనే నాటకాలా అంటూ వార్నింగ్..

ఎమ్మార్వో సాక్షిగా సిబ్బంది పై బెదిరింపులు..

స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు సమాచారం..

వరంగల్ క్రైం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నేను పోలీసును చెప్పింది చేయాలే తప్ప ఎదురు చెప్పకూడదు. ప్రభుత్వం నియమాల కంటే ముందే పని కావాలి లేకుంటే అంతు చూస్తాను. ఆలస్యానికి కారణం వినకుండానే లం.. అంటూ అధికారులపై దౌర్జన్యం.




# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాత ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పురపాలక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి-పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 104 మంది, ఏపిఓలు 104, ఓపిఓలు 312 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించి 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం

# వీవీఐపీల వలలో మేడారం", "వనజాతర జగడంపై సీఎంఓ ఆరా" వంటి కథనాలకి కదిలిన అధికార యంత్రాంగం..

## మొదటి పేజీ తరువాయి..

"వీవీఐపీల వలలో మేడారం", "వనజాతర జగడంపై సీఎంఓ ఆరా" వంటి కథనాలతో రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చింది. సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు క్షేత్రస్థాయి పరిశీలనకు మేడారం వచ్చారు.

### వీవీఐపి రహదారిని పరిశీలించిన సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ

ప్రభాతవార్త ముందే చెప్పినట్లు వీఐపీ, వీవీఐపి ల పాసులతో కూడిన వాహనాల రాకతోనే జాతరకు వచ్చిన అనేకమంది భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్న విషయాన్ని మంత్రి సీతక్క తో పాటు, సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు కూడా ఈ అంశాన్ని ధ్రువీకరించారు. మేడారంలో క్షేత్రస్థాయి పరిశీలన వచ్చిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు జాతరకు వీవీఐపీ వాహనాలు వచ్చే రహదారిని, వీవీఐపీ వాహనాల పార్కింగ్ స్థలాన్ని, మేడారం తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు.

### రాబోయే జాతరకు మెరుగైన ప్రణాళికలు చేద్దాం

సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు అధికారులతో మాట్లాడుతూ జాతర సమయంలో వివిఐపి వాహనాలు వచ్చే మార్గంలో ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి, వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2026 మహా జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2028 జాతరలో సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ప్రణాళికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని తెలియజేశారు.

### ఫలారంలా పాసులు పంచలేమన్న మంత్రి సీతక్క

### జాతరలో విచ్చలవిడిగా కనబడిన వీఐపీ, వీవీఐపీపాసుల సృష్టికర్త ఎవరు...?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 28 నుండి 31 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా వనదేవతల జాతర నిర్వహించింది. మంత్రి సీతక్క అన్ని తానై దగ్గరుండి వందరోజుల గడువు పెట్టి మరి గద్దెల నిర్మాణాల పనులు పూర్తి చేశారు. ఈ క్రమంలో వివిఐపీల తాకిడి పెరిగి వీవీఐపీ పాసుల కోసం పెద్ద రచ్చ జరిగింది. ఈ క్రమంలో మంత్రి సీతవ్కీఐపీ, వీవీఐపీ పాసులను ఫలారంలా పంచలేమని, దైవ సన్నిధిలో అందరూ సమానమే అని, వీఐపీ, వీవీఐపీ పాసులను రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. కానీ ఎన్నడూ లేని విధంగా ఈ మేడారం జాతరలో వీఐపీ, వీవీఐపీ పాసులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దర్శనమిచ్చాయి. కోళ్ల వ్యానులు, జాతరలో మినరల్ వాటర్ క్యాన్ వాహనాలు సైతం వివిఐపి పాసులు పెట్టుకుని జన జాతరలో ట్రాఫిక్ అంతరాయానికి కారకులయ్యారు. ఈ విషయాన్ని అధికార యంత్రాంగం కూడా ధ్రువీకరించింది. మరి మంత్రి సీతక్క ఫలారంలా పాసులు పంచలేమని ప్రకటించినా... వన జాతరలో పాసులు ఫలారంలా పంచిపెట్టిన ఆ "షాడో" ఎవరని వన దేవతల భక్తులు ప్రశ్నిస్తున్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా జనవరి నెలలో 49 రోడ్డు ప్రమాదాలు జరగగా 17 మంది మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో మరొక్క ప్రాణం పోకుండా తక్షణమే అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ప్రమాదాల వివరాలను సమీక్షి స్తూ, ప్రమాదాలకు దారి తీసే కారణాలను గుర్తించి వాటి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల మరమ్మతుల కోసం ప్రత్యేకంగా రోడ్డు రిపేర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేయాలని, రహదారుల మరమ్మతులకు అవసరమైన సామాగ్రి, పనిముట్లు, వనరులపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే గుంతలు, దెబ్బతిన్న రహదారులు, సూచికల లేమి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, రహదారి భద్రత అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు, చిత్రాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఎన్సీసీ విద్యార్థుల ద్వారా హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలపై క్రమం తప్పకుండా నివేదికలు అందించాలని, ఎక్కడైనా రక్త కొరత ఉన్నట్లయితే వెంటనే రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ప్రమాదాలు జరిగిన అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ వైద్య సేవలు అందేలా వైద్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ రూపొందించాలని, ఎక్కడ సిగ్నల్ లైట్లు అవసరమో, డైవర్షన్లు, డివైడర్లు, ప్రమాద సూచికలు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు వివరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై చేపడుతున్న మరమ్మతులు, కనెక్టివిటీ రహదారుల పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో నిర్ణీత కాలపరిమితిలో తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 38 బ్లాక్ స్పాట్లు, 62 ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు అమలు చేయాలని సూచించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్స్, అనుమతులు, ఇతర సాంకేతిక చర్యలు వేగంగా చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ నాగేశ్వరరావు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం తప్పని సరి**

**వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు**

**జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త :**
లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి..అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొన్నారు. పెండింగ్ ఉన్న లేఔట్ అనుమతులపై కలెక్టర్ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించి, ప్రతి లే అవుట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... 12 డ్రాఫ్ట్ లేఔట్, 4 ఫైనల్ లేఔట్ లను కమిటీ పరిశీలించిందని అన్నారు. లేఔట్ అనుమతులను మంజూరు చేసే సమయంలో తప్పనిసరిగా ఎటువంటి వాటర్ బాడి ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. లేఔట్ లో అప్రోచ్ రోడ్డు 18 మీటర్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లే ఔట్ లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ లలో అనుమతులు జారీ చేయడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్, మండల సర్వేయర్, ఆర్డిఓ లు సంయుక్తంగా లేఔట్ దరఖాస్తును చుట్టు పక్కల సర్వే నెంబర్లను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు ఉన్నాయా అని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా సాంకేతికతను వినియోగిస్తూ పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని, మనం జారీ చేసిన అనుమతుల నిబంధనలను అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారు లేదో పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పి ఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ. శ్రీనివాసా చారి, డిస్ట్రిక్ట్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాజేందర్, ఏదులాపురం టౌన్ ప్లానింగ్ అధికారి, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి, డీఈ ఇరిగేషన్ కే. రాజేష్, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, శ్వేత, అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు కనీసం 5 గంటలు పని చేయాలి

## రోజుకు రూ.307 కూలి పడేలా పని చేయాలి

## ఏపీడీ విజయభాస్కరరెడ్డి

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
ఉపాధి హామీ పథకం ద్వారా రోజుకు 307 రూపాయలు వచ్చే విధంగా మార్కింగ్ పెట్టుకుని పనులు చేయాలని ఏపీడి (అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్) విజయభాస్కర రెడ్డి సూచించారు. జగన్నాథపురం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడటం జరిగింది. ఉదయం 8 గంటల లోపు పని ప్రదేశానికి వచ్చి కనీసం ఐదు గంటలు పనిచేయాలని సూచించారు. అనంతరం జగన్నాథపురం. తోగ్గూడెం గ్రామపంచాయతీ నర్సరీ లను పరిశీలించి గ్రామపంచాయతీకి అవసరమైన మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శులు రవి, కృష్ణవేణి క్షేత్ర సహాయకులు శంకర్, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయ భవనంలో పర్సనల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, పర్చేస్ విభాగాల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన భవనాన్ని ఏరియా జీఎం షాలేం రాజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... ముం దుగా వివిధ విభాగాల ఉద్యోగులకు, అధికా రులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గూడెం ఏరియా గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల కోసం అన్ని జీఎం కార్యాలయ విభాగాలు ఒకే చోట అందుబాటులో వుండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని మరియు అన్ని రకాల సేవలు ఈ నూతన భవన సముదాయం నుండి జరుగుతాయని తెలిపారు అలాగే నూతన జీఎం కార్యాలయ భవనంలో ఇంకా ఏమైనా కావలసిన ఆధునికరణ పనులు ఉన్నట్లయితే వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సివిల్ సిబ్బందిని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసి డెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి నరసిం హారావు, ఎస్ ఓ టు జిఎం జీవీ కోటి రెడ్డి, ఏజిఎం బీబస్సు, ఏరియా ఇంజనీర్ సూర్యనా రాయణరాజు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలియచేశారు. గురువారం ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఎస్సీ స్కాలర్షిప్, మున్సిపల్ ఎలక్షన్స్‌పై సంబంధిత అధికారులతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, బీఎల్వోలు ఆయా పోలింగ్‌కేంద్రాల వారీగా



క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా డూప్లికేట్ ఓటర్లు లేకుండా చూడాలన్నారు. ఎస్సీ స్కాలర్షిప్ పెండింగ్‌లను త్వరగా క్లియర్ చేయాలనీ, విద్యార్థులకు కావలిసిన సర్టిఫికెట్‌లను తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు త్వరగా జారీ చేయాలన్నారు. అలాగే మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను కూడా వేగవంతంగా క్లియర్ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలాల వారీగా ఉన్న లక్ష్యాలని సాధించాలన్నారు. జల్‌శక్తి జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలవనరుల పరిరక్షణ చర్యలను వెంటనే చేపట్టి క్షేత్రస్థాయిలో పురోగతి కనపడాలన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ గూగుల్ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, ఆర్డీవోలు, డీఎస్‌డీఓ విక్రమ్, డీఆర్‌డీఓ వసంత, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారంపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి కొండల్‌రెడ్డి**

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

గత రెండురోజులుగా పెద్దపులి జనగామ జిల్లాలోకి ప్రవేశించి సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతుండడంతో పాటు వారికి కంటిమీద కునుకు లేకుండా పోతుండటంతో ప్రజలు పెద్దపులి సంచారంపట్ల అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్‌రేంజ్ జిల్లా అధికారి కొండల్ రెడ్డి హెచ్చరించారు. లింగాలగణపురం మండలం కుందారం గ్రామ శివారులోని పంటపొలాల్లో సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ అధికారులు పులి పాదముద్రలు గుర్తించారు. పెద్దపులి తనదిశను మార్చుకొని రఘునాథపల్లి మండలం వైపు వెళ్తున్నట్టు పులి పాదముద్రల ద్వారా ఫారెస్టు అధికారులు గుర్తించారు. వెంటనే రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు పెద్దపులికోసం గాలింపు చర్యలు చేపట్టారు. కుందారం పరిసర గ్రామాలైన బానాజీపేట, శ్రీమన్నారాయణపురం, నిడిగొండ,



కంచనపల్లి, గబ్బెట, రఘునాథపల్లి గ్రామాల ప్రజలు పులిసంచారంపట్ల అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా కాకుండా గుంపులుగా కలిసి వెళ్లాలని, గ్రామ శివారులో ఇండ్లలో ఉంటున్న ప్రజలు కుడా అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. పులి సంచారం ఎక్కువగా రాత్రి సమయంలో ఉంటుంది కనుక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు కోరుతున్నారు.

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. : ఎస్ఐ నరేష్ యాదవ్**

ఎవరికైనా పులి సంచరిస్తున్నట్టు కనిపించినట్లయితే, లేదా పులి సంచరిస్తున్న పాదముద్రలు గుర్తించినట్లయితే వెంటనే డయల్ 100కాల్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. అయితే ఇప్పటికే ఓవైపు గ్రామాలలో కోతుల బెడుదలతో ప్రజలు అల్లాడిపోతుంటే, మరోవైపు ఈ పెద్దపులి సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మైనింగ్‌పేరుతో ఇష్టం వచ్చినట్టుగా బ్లాస్టింగ్ చేస్తూ మానవులు అడవులను ధ్వంసం చేయడం వల్లనే, అక్కడ వాటి ఉనికికే ప్రమాదం ఉన్నందున, వన్యప్రాణులు నేడు జనారణ్యంలోకి వస్తున్నాయని ప్రకృతి ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

# బైక్‌ను ఢీకొన్న బొలెరో వాహనం..

## ఒకరి దుర్మరణం.. మరొకరికి తీవ్రగాయాలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

బైక్‌ను బొలెరో వాహనం ఢీకొన్న సంఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకుల్లో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన జనగామ పట్టణంలోని బ్రిడ్జిపై నెలకొంది. సంఘటనకు









సంబంధించి మృతుడి తండ్రి లింగనబోయిన యాదగిరి పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాల మేరకు ఇలా ఉన్నాయి.. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూ డెంకు చెందిన లింగనబో యిన నవీన్ (24) జనగామ పట్టణంలోని ఎంసీహెచ్ లో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్నాడని, రోజువారిలా పనిముగించుకుని బుధవారం టీఎస్ 27 ఎ8625 నంబర్‌గల గ్లామర్ బైక్‌పై తన స్నేహితుడైన శామీర్‌పేట గ్రామానికి చెందిన పిడుగు అభిలాష్‌ను ఎక్కించుకుని జనగామ బస్టాండ్ వైపు వస్తుండగా జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు బ్రిడ్జిపై బచ్చన్నపేట వైపు వెళ్లుతున్న టీఎస్ 29 టీబీ 2748నంబరుగల బొలెరో వాహనంను సూర్యాపేట జిల్లా మల్లచెరువుకు చెందిన బానావత్ కాపుర్య అతివేగంతోపాటు నిర్లక్ష్యంగా నడిపి బైక్‌ను ఢీకొట్టగా బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు కిందపడగా లింగనబోయిన నవీన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా స్నేహితుడైన అభిలాష్ తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. స్థానికులు ప్రమాదానికి గురైన వారిని చికిత్సనిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా నవీన్ మృతిచెందాడని, తీవ్రంగా గాయపడిన అభిలాష్‌కు మెరుగైన చికిత్సనిమిత్తం ఉన్నతాస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, మృతుడి తండ్రి యాదగిరి బొలెరో వాహనంను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి తన కుమారుడు మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## వెల్ది మోడల్‌స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు గణేష్‌కు అభినందనలు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం వెల్ది మోడల్ స్కూల్‌లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గణేష్ కందగట్ల జాతీయ ఉపాధ్యాయ సంఘం (ఎన్.సి.టి.ఇ), న్యూఢిల్లీ ఆధ్వర్యంలో జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్.ఐ.టి) వరంగల్‌లో నిర్వహించిన నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ శిక్షణలో భాగంగా ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఇది జాతీయ విద్యా విధానం(ఎన్.ఇ.పి) 2020ని అమలు చేసేందుకు ఉపాధ్యాయులకు మెంటర్‌గా పనిచేసే అవకాశం వస్తుంది. ఈ వర్క్‌షాప్‌లో జనగామ జిల్లా నుండి పాల్గొన్న ఏకైక ఉపాధ్యాయుడు గణేష్ మాత్రమేనని తెలిపారు. ఈ సందర్భం వెల్ది మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ పాలకూర్తి శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ గడ్డం జయశ్రీ, ఉపాధ్యాయులు గణేష్ ని అభినందించారు. ఇలాంటి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు మా స్కూల్‌లో ఉండటం వెల్ది మోడల్ స్కూల్‌కు గొప్పగౌరవమని శ్రీధర్ అన్నారు. తనపై చూపిస్తున్న అభిమానానికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్... ఒకరు మృతి,







**కాటారం, ఫిబ్రవరి 05, ప్రభాతవా**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్ టోల్ ప్లాజా సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఒక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న పిట్టల జస్వంత్ (20) అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ఇండ్ల విజయ్ (24) తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మలహార్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల జస్వంత్, ఇండ్ల విజయ్ అనే ఇద్దరు యువకులు తమ ద్విచక్ర వాహనంపై కాటారం వైపు వస్తున్నారు. బస్వాపూర్ టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి బైక్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. తీవ్ర గాయాల పాలైన జస్వంత్ ఘటనా స్థలంలోనే మరణించాడు. వెనుక కూర్చున్న ఇండ్ల విజయ్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విజయ్ పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. యువకుడి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## బైక్ ఎత్తుకెళ్లే ప్రయత్నంపోలీసులకు అప్పగింత

**గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న ద్విచక్రవాహనాన్ని అపహరించే యత్నానికి పాల్పడిన వ్యక్తిని ఆ ద్విచక్ర యజమాని పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన గురువారం గూడూరులో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మర్రిమిట్ట శివారు తోటదస్రుతండాకు చెందిన గుగులోతు బాలు అనే వ్యక్తి యూనియన్ బ్యాంకులో పని నిమిత్తం వెళ్లి బ్యాంకు ముందు తన ద్విచక్రవాహనాన్ని పార్క్ చేసి బ్యాంకులోనికి వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బ్యాంకు నుండి బయటకొస్తున్న క్రమంలో పార్క్ చేసి ఉన్న తన ద్విచక్రవాహనాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తీసుకొని వెళ్లే ప్రయత్నం చేస్తుండడాన్ని గుర్తించి వెంటనే కేకలు వేస్తూ బైక్ దగ్గరికి పరుగెత్తాడు. ఈలోగా అటువైపుగా వచ్చిన పెట్రోలింగ్ పోలీసులకు ఆ వ్యక్తిని అప్పగించగా అతనిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తన బైక్ కీస్ కవర్‌లో ఉంచి బ్యాంకులోనికి వెళ్లానని, బ్యాంకు నుండి బయటకు రావడం ఏమాత్రం ఆలస్యమైనా ఆ వ్యక్తి తన బైక్ ఎత్తుకు వెళ్లేవాడని బాలు తెలిపారు. బైక్ ఎందుకు తీస్తున్నావని ప్రశ్నిస్తే ఆ వ్యక్తి పొంతన లేని సమాధానాలు చెపుతుండడంతో అతను దొంగేనన్న అనుమానం బలపడి పోలీసులకు అప్పగించినట్లు బాలు తెలిపారు.

కాటారం వార్త

# మంథని టైగర్ రాంరెడ్డి అంతిమయాత్రలో భావోద్వేగం

**గురువు పాడె మోసి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్**

మహదేవపూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త





తన రాజకీయ గురువు, మార్గదర్శి అయిన మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మరణవార్త విని మహదేవపూర్ మాజీ ఎంపీపీ అక్బర్ ఖాన్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన, గురువుపై ఉన్న అపారమైన గౌరవం మరియు అభిమానానికి ప్రతీకగా ఆయన పార్థివదేహాన్ని తన భుజాలపై మోసి చివరి సేవ చేశారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. అంతిమ యాత్ర పొడవునా అక్బర్ ఖాన్ కన్నీటి పర్యంతమై భావోద్వేగానికి గురయ్యారు. తన రాజకీయ ప్రయాణంలో తనకు దారి చూపి, తనను తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తిని కోల్పోవడం తన వ్యక్తిగత జీవితానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాంరెడ్డి కేవలం ఒక ఎమ్మెల్యేగానే కాకుండా, ప్రజాసేవలో తనదైన ముద్ర వేసి ఖిటైగర్ఖి గా పేరు తెచ్చుకున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. చంద్రుపట్ల రాంరెడ్డి (80) అనారోగ్యం కారణంగా బుధవారం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. రాజకీయ ప్రస్థానం 1994లో మంథని నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి, నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారు. అంతిమ సంస్కారాలు ఆయన స్వగ్రామమైన ముత్తారం మండలం ఖమ్మంపల్లి లేదా సీతంపల్లి శివారులోని వ్యవసాయ క్షేత్రంలో అంతిమ సంస్కారాలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని, రాంరెడ్డి గారు చేసిన సేవలను కొనియాడారు.

## జూనియర్ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నైని

ఫిబ్రవరి 05, ప్రభాతవార్త,



హన్మకొండ టౌన్ :హనుమకొండ గోపాల్ పూర్ వాస్తవ్యులు లావుడియా సౌమ్య, రాజేష్ నాయక్ గారాల పట్టి నైనిక హైదరాబాదులో జరుగుతున్న జూనియర్ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించినారు. చిన్నారి నైనిక మునుముందు మరికొన్ని కరాటే పోటీలలో పాల్గొని మన బంజర జాతి ఆణిముత్యం గా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. ప్రతి బంజారా బిడ్డలు ఏదో ఒక రంగంలో అభివృద్ధిలో ఉండాలని బంజారా సమాజం కోరుకుంటుంది. చిన్నారి నైనిక ను బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విన్ నాయక్ కృతజ్ఞతలు తెలుపుతూ వారి అమ్మమ్మ( సుశీలా బాయి) తాత( పాడియా శివరాంను తల్లిదండ్రులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భూక్యా శ్రావణ్ కుమార్, లావుడియా రాజు నాయక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపినారు.

## ప్రమాదాల నివారణకునీరుకుళ్ళ క్రాసు వద్ద పోలీస్ వాహన కటౌట్ ఏర్పాటు

**ఆత్మకూరు సిఐ సంతోష్**

ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5



జాతీయ రహదారి నంబర్ 163 నీరుకుళ్ళ క్రాసు వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఆత్మకూర్ పోలీసులు చర్యలు చేపట్టినట్లు సీఐ సంతోష్ తెలిపారు.ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతంలో పోలీస్ వాహన కటౌట్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారుల్లో అప్రమత్తత పెంచుతున్నామని ఆయన పేర్కొన్నారు. పోలీసుల ఉనికి ఉన్నట్టుగా భావింపజేయడం వల్ల అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం తగ్గుతుందని తెలిపారు.జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సీఐ సంతోష్ సూచించారు.

## సాక్షి మీడియా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ఆత్మకూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 5



నీరుకుళ్ళ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించడానికి ఉపయోగపడే ఈ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సాక్షి మీడియా గ్రూప్ మేనేజర్ విద్యాసాగర్, సీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆత్మకూర్ రిపోర్టర్ రాజేష్ కుమార్‌తో పాటు కుండే కృష్ణం రాజు, కొలగాని నరేష్, కుండే శ్రీకాంత్, చిట్టే రాజు కుమార్, గడ్డం సాయి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సాక్షి మీడియా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

# మద్యం మత్తులో ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ పై స్కూటరిస్ట్ దాడి

**కేసు నమోదు చేసిన ఎనుమాముల పోలీసులు**

ఫిబ్రవరి 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



బుధవారం మధ్యాహ్నం మేడారం నుంచి హనుమకొండ కు వస్తున్న వరంగల్ 2 డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు ను మద్యం మత్తులో పల్సర్ బండి నడుపుతున్న ఇద్దరు వ్యక్తులు సుమారు 3 గంటల 30 నిమిషముల సమయంలో ఆరెపల్లి సమీపంలో బస్సును ఆపి, మేము వెళుతుంటే మాకే హారన్ కొడతావా అంటూ వచ్చి బూతులు తిడుతూ బస్సు దిగండి అని, దిగకపోతే చంపుతామని బెదిరించడంతో బస్సు డ్రైవర్ కండక్టర్ కిందికి దిగగానే ఆ ఇద్దరు వ్యక్తులు తమ ఇష్టానుసారంగా కండక్టర్, డ్రైవర్ పై దాడి చేయగా కండక్టర్ ముక్కు వెంబడి తీవ్రమైన రక్తం కారడం జరిగింది. డ్రైవర్ ను కడుపులో వెన్నులో తలపై తీవ్రంగా కొట్టడంతో దెబ్బలు తగిలి డ్రైవర్ కి కూడా తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బస్సులో ఉన్న ప్రయాణికులు వారిని అడ్డగించి గట్టిగా పట్టుకొని అదే బస్సులో వారిని ఎక్కించి ఏనుమాముల పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి పోలీసులకు అప్పచెప్పారు. తీవ్ర గాయాలతో ఉన్న కండక్టర్ సిహెచ్ రవీందర్ స్టాఫ్ నెంబర్ 652702, డ్రైవర్ పై నాల మోహన్ బాబు ఐడి నెంబర్ 3128 లను ను పోలీసులు ఎంజీఎం హాస్పిటల్ కి తరలించారు. దాడి చేసిన వారి వివరాలు తెలుసుకోగా వారు పైడిపల్లికి చెందిన జన్ను కిరణ్ సన్నాఫ్ సదయ్య, జన్ను సందీప్ సన్నాఫ్ సాంబయ్య లుగా గుర్తించిన పోలీసులు వారిని అరెస్ట్ చేసి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాడిని తీవ్రంగా ఖండించిన కార్మిక సంఘాల నాయకులుకండక్టర్, డ్రైవర్ల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కండక్టర్ డ్రైవర్ల పై దాడి చేసిన వారిని చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కార్మిక సంఘాల నాయకులు అధికారులను కోరారు. రోజు రోజుకు ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు రక్షణ లేకుండా పోతుందని, అధికార యంత్రాంగం, ప్రభుత్వం, డ్రైవర్, కండక్టర్లకు తగిన రక్షణ కల్పించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రీజినల్ కార్యదర్శి సి.హెచ్. జితేందర్ రెడ్డి, అధ్యక్షుడు ఎస్ కే వై పాషా, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఎస్ ఎం యు రీజినల్ కార్యదర్శి సి హెచ్ యాకస్వామి, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ కార్యదర్శి బి. ఉపేంద్ర చారి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని, ఆర్టీసీ అధికారులను కోరారు.

# బీసీ సబ్ ప్లాన్ ప్రకటించాలి

**బీసీ సాధన కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్**

ఫిబ్రవరి 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకి సబ్ ప్లాన్ ప్రకటించాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు అధ్యక్షతన నక్కలగుట్ట లో జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు బీసీలకి సబ్ ప్లాన్ ప్రకటించాలని డిమాండ్ చేసినారు. 2011 నుండి బీసీలకి సబ్ ప్లాన్ ప్రకటించాలని చేసిన ఉద్యమ ఫలితంగా 2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బీసీలకి సబ్ ప్లాన్ ప్రకటించింది. కానీ రాష్ట్ర విభజన వలన ఆ హామీ కార్యరూపం దాల్చ లేదని అభిప్రాయపడినారు. 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు బీసీలకి సబ్ ప్లాన్ ప్రకటించడంతోపాటు బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని డిమాండ్ చేసినారు. ప్రొఫెసర్ ఎం. సారంగపాణి, ప్రొఫెసర్ గోపు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత ప్రవేశపెట్టిన 12 బడ్జెట్ లలో బీసీల సంక్షేమానికి మూడు శాతం కంటే తక్కువ నిధులు కేటాయించడమే కాదు కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయడం లేదని విమర్శించారు. బీసీ కార్పొరేషన్ల కి కుల ఫెడరేషన్లకి బడ్జెట్ లో తక్కువ నిధులను కేటాయిస్తూ ఆ కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయకపోవడం వలన బీసీలకి, కులవృత్తిదారులకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయబడినారు. కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం. కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించింది. ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలను కూడా నిర్వహిస్తుందని అభిప్రాయబడినారు. ఎంబీసీ నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన రిపోర్టును ఆయా కులాల వెనుకబాటుతనానికి సంబంధించిన పూర్తి నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్ రూపొందించిన బీసీ సబ్ ప్లాన్ డ్రాఫ్ట్ ని విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎదునూరి రాజమౌళి, ధారబోయిన సతీష్, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, డాక్టర్ కత్తెరశాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరావుపేట గ్రామంలో పశు వైద్య శిబిరం

ఖానాపురం,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మాద్రాజు వెంకన్న హాజరై ప్రారంభించారు.ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా స్థానిక పశువైద్యాధికారినీ జిల్లా పశు వైద్యాధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన ప్రతి దూడకు గంటలోపు జున్ను పాలు తాగించాలని,దానివలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు,ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు.డాక్టర్ బొమ్మెడ.రవీందర్,ఏడి మామునూరు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుందని, గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుందన్నారు. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి. అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు.ఈ శిబిరంనకు ఉపసర్పంచ్ కొంకటి. రాజు,గోపాలమిత్ర సూపర్వైజర్ యండి జహంగీర్, పాలకేంద్రం అధ్యక్షులు టిటికే హెల్త్ కేర్ కంపెనీ ప్రతినిధి ఎన్.పృధ్వీరాజ్, గోపాల మిత్రులు సిహెచ్.లక్ష్మి నారాయణ కె. నరసింహ చారి బి. మధుకర్, మాజిద్, ప్రశాంత్,గ్రామ రైతు సోదరులు హాజరైనారు.ఈ శిబిరంలో 78 పశువులు రాగా,32ఎదకు రాని 28 దూడలకు నట్టల నివారణ మందులు 8 గర్భకోశ వ్యాధులు మరియు 10 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# అయ్యప్ప స్వామికి ఉత్తరాషాడ పాల్గున నక్షత్ర దివ్యపడి పూజలు

నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణం యందు ఆలయసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 12వ ఉత్తరాషాడ నక్షత్ర దివ్య పడిపూజ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో మాదాపూరం చంద్రశేఖరం రాజ్యలక్ష్మి, స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్ దంపతులు దివ్య పడిపూజ మహోత్సవ బాధ్యులుగా పాల్గొనగా పూజ నిర్వహణ అర్చకులు మధ్యప్రదేశ్ రాష్ట్రం నివాసితులు ప్రాన్సు దుబేది బృందం ఆలయ గురుస్వాములు స్వామివారి పూజలో అలంకరణలు చేయగా ప్రధాన జ్యోతులు వెలిగిస్తూ 18 మెట్లపై కొబ్బరికాయలు, పూలు పండ్లు వస్త్రాలచే అలంకరణ చేయగా కలుష పూజలో గౌరమ్మ అలంకరణ చేసి గంగా పూజలో 18 కలశాల పై వినాయకుని పూజతో మొదలుకొని తాంత్రియ పద్ధతి విధానంలో పూజలు కొనసాగగా భక్తుల సందడితో అయ్యప్ప స్వామి శరణ కీర్తనలుచే ఆలయం కిక్కిరిసిపోగా భక్తులు శిరస్సు పై కలశాలు ధరించి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి అభిషేకాలు చేస్తూ పంచామృత అభిషేకం తేనె పాలు పెరుగు అటుకులు బెల్లం పలు రకాల పండ్లతో పంచామృతం కనకాభిషేకంతో చందనం విభూది అఖండ చేతులతో పలక సేవ కొనసాగుతూ నూతన వస్త్ర అలంకరణప్రియుడిగా చేయగా భక్తులు ఆనందోత్సవాలతో పడిపూజ వైభవంగా సాగుతూ నైవేద్య రూపంలో అన్నము నాలుగు రకాల కూరగాయల భోజనం పాపడు తీయని మిఠాయిలతో స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు మహా అన్న ప్రసాద వితరణ స్వీకరించడం జరిగింది.సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి,వంగేటి గోవర్ధన్, ఇరుకుల్ల వీరలింగం,బండారుపల్లి చెంచారావు,ఆకుల ప్రభాకర్,మల్యాల రాజు,రాజేష్, సురేష్, రవి, ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక రైతాంగం సంఘటితంగా పోరాడాలి

నల్లబెల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



కార్మిక ప్రజావ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యేంతవరకు సంఘటితంగా పోరాడాలని ఐఎఫ్ టి యు నర్సంపేట ఏరియా కార్యదర్శి గొర్రె ప్రదీప్ అన్నారు.గురువారం ఈనెల 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ నల్లవెల్లి మండలం నారప్పపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నర్సంపేట ఏరియా కార్యదర్శి గొర్రె ప్రదీప్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను పూర్తిగా కాలరాస్తూ బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని అందులో భాగంగానే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నటువంటి హక్కులను 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చడం వలన కార్మిక వర్గంపై అనేక రకాల దోపిడికి గురికావడమే కాకుండా వారికున్న ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని ఎనిమిది గంటల పని దినాల స్థానంలో 12 గంటలు సమచేయాల్సి వస్తుందని తీవ్రమైనటువంటి శ్రమ దోపిడికి గురవుతున్నారని, ఫ్యాక్టరీలలో కరుణాగారాలలో సంఘాలు పెట్టుకునే హక్కును పూర్తిగా కోల్పోతారని అన్నారు. కనుక కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఏర్పడుతుందని అన్నారు. అదేవిధంగా గతంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని సరిహద్దు ప్రాంతాలని ఉద్యమ కేంద్రాలుగా మలుచుకొని సంఘటితంగా పోరాటాలు చేయడం వలన ఆ నల్ల చట్టాలను తాత్కాలికంగా వెనక్కి తీసుకున్న ప్రభుత్వం తిరిగి వాటిని వేరే రూపంలో రైతంగంపై రుద్దడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే విత్తన చట్టం 2025 విద్యుత్ సవరణ చట్టం 20 25 లాంటి దుర్మార్గమైన చట్టాలని తీసుకు వస్తున్నారని వీటికి వ్యతిరేకంగా నేడు కార్మిక వర్గం రైతాంగం ఐక్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు. తక్షణమే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలని నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని, లేకపోతే భవిష్యత్తులో విశాలమైనటువంటి ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని ఆ పోరాటాల సుడిగుండంలో పడి కాళీ బూడిదవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఐఎఫ్టియు నాయకులు చిన్నమల్ల మొగిలి, మెరుగు మల్లయ్య, పెసరు కుమారస్వామి, కోడూరి రాజు, కందకట్ల మురళి, కుటుంబ రాజేందర్, కోడూరి లింగమయ్య, కాబట్టిశ్రీనివాస్, దారా కనకయ్య, కదరిక మల్లయ్య, దారా స్వామి, పెసర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి కళాశాలలో రక్తదాన శిబిరం



చెన్నారావుపేట,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

స్థానిక జయముఖి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజికల్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని కళాశాల జాయింట్ సెక్రటరీ టివిఆర్ఎన్ రెడ్డి, ట్రెజరర్ శంకర్‌రెడ్డి, రెడ్ క్రాస్ అండ్ లయన్స్ క్లబ్ హన్మకొండ రమేష్, ప్రభాకర్, కృష్ణ మూర్తి,పురుషోత్తంలు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం మహత్తరమైన సామాజిక సేవ అని విద్యార్థులకు సూచించారు.రక్తదానం ప్రాణదానం అని, యువత సామాజిక బాధ్యతగా రక్తదానంలో పాల్గొనాలని కోరారు.రెడ్‌క్రాస్ ప్రతినిధులు శిబిర నిర్వహణకు సహకరించి, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేయగలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని యాజమాన్యం పేర్కొంది ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తం సుమారు 250 యూనిట్ల రక్తం సేకరించబడింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ రావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ వాసుదేవ మూర్తి, అనిల్, ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు డీన్ అఫ్ అకాడమిక్ ఎండి హమ్మద్ పాషా,వివిధ విభాగల ఆధిపతులు,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్,సందీప్,రెడ్ క్రాస్ సొసైటీ ఎంప్లాయిస్, లయన్ క్లబ్ సభ్యులు వైద్యులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఆందోళన పడవద్దు

దుగ్గొండి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



రైతులు యూరియా కోసం ఆందోళన పడవద్దని నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రం రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ భూమిున్న ప్రతి రైతు యూరియా కోసం యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు.రైతులు ఇంటివద్ద ఉండి సమయం వృధా చేయకుండా యాప్‌తో త్వరతా నమోదు చేసుకోవచ్చన్నారు.గతంలో వ్యవసాయ పనులు వదిలి యూరియా బస్తాల కోసం గంట త్వరబడి లైన్‌లో నిలబడి తీసుకునేవారన్నారు.ఒక ఎకరానికి ఒకబస్తా యూరియా 5ఎకరాలకు 5బస్తాలు,20ఎకరాలకు 20బస్తాలు యాప్ ద్వారా బుక్ చేసుకుంటే వస్తాయన్నారు.15రోజులకు మరోకసారి యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు.రైతులు యాప్ ఓపెన్ చేయగానే భూమి విస్తీర్ణం కనిపిస్తాయన్నారు.ఏ పంట సాగు చేశారు,ఆ పంట విస్తీర్ణాన్ని నమోదు చేసుకోవాలన్నారు.రైతులు యాప్‌తో నమోదు చేసుకుంటే ఎక్కడైనా ఏ సొసైటీ దుకాణాల వద్ద నిలువ ఉన్నాయో యాప్ ద్వారా తెలుసుకోవచ్చాన్నారు.రైతులు ఇబ్బందిపడకుండా సమయాన్ని వృధా చేయకుండా చేసుకోవచ్చాన్నారు.రైతులకు స్మార్ట్‌ఫోన్ లేకుండా యాప్ ఓపెన్ చేయరాకుండా ఉంటే వ్యవసాయ అధికారి కార్యాలయానికి వచ్చి నమోదు చేసుకోవచ్చాన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ గాజుల శ్యామ్, ఏఈఓ హన్మంతు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంత సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

నర్సంపేట,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో 18వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం, బిఆర్ఎస్వి నర్సంపేట పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.గురువారం వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఎన్నికల ఇంచార్జ్,వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి,వార్డు నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

ఖానాపురం,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఏసీపీ రఘుపతి రెడ్డి తెలిపారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ ఒడిస్సాకు చెందిన మడకం శ్రీను,సలబం రాహుల్ అనే ఇద్దరు వ్యక్తులు బుధవారం రాత్రి సమయంలో 21 కేజీల ఎండు గంజాయిని దాని విలువ సుమారు పది లక్షల 70వేల రూపాయలు గల సరుకును తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు, సరుకును, సెల్ ఫోన్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.ఇట్టి దాడుల్లో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, సీఐ సాయి రమణ,కానిస్టేబుల్లు సీతారాం, సంతోష్, రమేష్, విజయ్, హోంగార్డులు ఎర్రయ్య,రాజులు ఉన్నారు.నిందితులను పట్టుకున్న సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# సిఎస్ఆర్ నిధులతో డిజిటల్ విద్యాబోధన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా పరిధిలోని ఎం.పి.యు.పి.ఎస్ గౌస్‌పల్లి పాఠశాలలో గురువారం అదానీ గ్రూప్ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమం కింద డిజిటల్ విద్యాభివృద్ధి లక్ష్యంగా స్మార్ట్ టీవీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు హాజరై డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతికత విద్య అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. దృశ్యశ్రవణ పద్ధతుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడంతో పాటు, ఎక్కువ కాలం గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ వనరుల వినియోగం ద్వారా విద్యార్థుల అభ్యసన నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ మార్గ దర్శకత్వం లో ములుగు జిల్లాలో విద్యార్థుల ఇంగ్లీష్ భాషా నైపుణ్యాల అభివృద్ధికి అమల వుతున్న దిశ ఫౌండేషన్ ఈ ఎల్ ఎఫ్ వారి లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ ఇన్ 90 డేస్ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడం లో స్మార్ట్ టీవీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గత సంవత్సరం 8 పాఠశాలలకు కలెక్టర్ ఆదేశానుసారం అదానీ గ్రూప్ వారు స్మార్ట్ టీవీలను



అందచేశారని,వాటిని ఉపాధ్యాయులు సమర్థ వంతంగా ఉపయోగించు కుంటూ డిజిటల్ విద్య ను అందిస్తున్నారని తెలియచేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సహకారం అందించిన అదానీ గ్రూప్ ప్రతినిధులకు ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కి సమ్మయ్య, అదానీ గ్రూప్ ప్రతినిధులు ప్రశాంత్, శివ ప్రసాద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చత్తీస్ ఘడ్ తర్రెమ్ అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్

**8 లక్షల రివార్డు గల డివిసీఎం సభ్యుడు ఉధమ్ సింగ్ మృతి**

**ఘటన ప్రదేశంలో ఏక్ 47 మందు గుండు సామాగ్రి స్వాధీనం**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



DVCM ఉధమ్ సింగ్
సౌత్ బస్తర్ డివిజన్

తెలంగాణ సరిహద్దు రాష్ట్ర చత్తీస్గడ్ తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో సౌత్ బస్తర్ డివిజన్ డివి సీఎం సభ్యుడు ఉధమ్ సింగ్ మృతి. బీజాపూర్ జిల్లా దక్షిణ ప్రాంతంలోని తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీకొండ ప్రాంతంలో గురువారం డివీసీఎం సభ్యుడు ఉధమ్ సింగ్ ఇతర మావోయిస్టు సమావేశమయ్యారని సమాచారం ఆధారంగా డిఆర్జి కొబ్రా బృందాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని, కాల్పుల అనంతరం ఘటన ప్రదేశాన్ని పరిశీలించగా సౌత్ బస్తర్ డివి సీఎం సభ్యుడు ఉధమ్ సింగ్ మృతదేహంతోపాటు ఆటోమేటిక్ ఏకే 47, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని బీజాపూర్ జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఎన్కౌంటర్లో మృతిచెందిన డివి సీఎం సభ్యుడు ఉధమ్ సింగ్ బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగూడ నివాసి,ఇతను 2002 2003లో మావోయిస్టు పార్టీ సభ్యుడిగా చేరాడని,ఇన్చార్జి ప్లాటూన్ నెంబర్ 30, గత మూడు సంవత్సరాలుగా పామెడ్ ఏరియా కమిటీ లో ఉన్నట్లు తెలిపారు. ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం తొమ్మిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయని,ఇందులో ప్రధాన సంఘటనలు 2023 సంవత్సరం తెర్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండం అడవుల్లో పోలీసు బృందాలపై దాడి,2024 సంవత్సరంలో జీడిపల్లి



క్యాంపు పై దాడి, 2024 సంవత్సరం బాషాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుట్కేల్,చీపురు బట్టి అడవిలో ఎన్కౌంటర్, పలు సంఘటనలో పాల్గొన్నట్లు తెలిపారు. ఎన్కౌంటర్ ప్రదేశం నుంచి భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్న ఆయుధాలు 1.01 ఏకే 47, రెండు మ్యాగజైన్లు, 28 రౌండ్లు, కార్డెక్స్ వైర్, వైర్లెస్ సెట్, మొబైల్ పౌచ్, రక్ బ్యాగ్, టిఫిన్ బ్యాక్ ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ జిల్లా ఎస్పీ డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ మాట్లాడుతూ 2025లో జిల్లాలో జరిగిన వివిధ ఎన్కౌంటర్లలో 163 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు హతమార్చాయని పేర్కొన్నారు. 2026 లో 11 మంది మావోయిస్టులు హతమయ్యారని, జనవరి 2024 నుండి ఇప్పటివరకు జిల్లాలో నిర్వహించిన మావోయిస్టు వ్యతిరేక ప్రచారంలో మొత్తం 232 మంది మావోయిస్టులు మరణించారని, 1163 మంది మావోయిస్టులను అరెస్టు చేయడం జరిగిందని,888 మంది మావోయిస్టులు మావోయిస్టు పార్టీని విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టులు తమ ఆయుధాలతో సహా ప్రభుత్వ మందు లొంగిపోయి ప్రశాంతమైన జీవితం గడపాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ విచారణ

**మేడారం చేరుకున్న ఎంక్వాయిరీ కమిటీ.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందన్న ఆరోపణలపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది.వారం రోజులుగా సామాజిక మాధ్యమాలలో పలు రకాలుగా జరుగుతున్న ప్రచారాలపై ఇంతవరకు పోలీసు శాఖ ఆధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ ఆరోపణలపై సత్యాన్వేషణ కోసం జాతీయ మహిళా కమిషన్ ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీని ఏర్పాటు చేసింది. మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విచారణ బృందం మధ్యాహ్నం ములుగు జిల్లాకు చేరుకుంది. ములుగు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌లతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాతర సమయంలో జరిగిన పరిణామాలు, నమోదైన ఫిర్యాదులు, పోలీసుల చర్యలు, భద్రతా ఏర్పాట్లపై అధికారుల నుంచి సమగ్ర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మేడారం జాతర ప్రాంతానికి వెళ్లిన ఎంక్వయిరీ కమిటీ సభ్యులు, అత్యాచారం జరిగినట్లు ప్రచారం సాగిన ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానిక పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారుల నుంచి సమాచారం సేకరించి, వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన అనంతరం, పోలీసుల



నుంచి లిఖితపూర్వక నివేదిక అందిన తర్వాత జాతీయ మహిళా కమిషన్‌కు తుది నివేదిక సమర్పించనున్నట్లు ఎంక్వయిరీ బృందం తెలిపింది. ఆరోపణలపై నిజానిజాలు వెలికితీయడమే లక్ష్యంగా విచారణ కొనసాగుతుందని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై స్పష్టత రావాల్సి ఉండటంతో, ప్రజలు వదంతులకు లోనుకాకుండా అధికారిక సమాచారం కోసం వేచి చూడాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు.

# ములుగు వార్త

## బాల కుమారస్వామి జాతరలో పాల్గొన్న మంత్రి సీతక్క

**ములుగు ప్రభాత వార్త,**



ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో బాలకుమారస్వామి జాతర సందర్భంగా మంత్రి సీతక్క పాల్గొని ఆలయ మరమ్మతుల పనులకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా సుమారు 5 లక్షల రూపాయలతో పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ బాల కుమార స్వామి జాతరకు రావడం సంతోషంగా ఉందని గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం, సీసీ రోడ్లు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని బాల కుమారస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆయా ప్రాంతాల గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామస్థులు,మహిళలు,భక్తులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.



**మంగపేట ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని కోమటిపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా ఎంపీ యుపిఎస్ కొత్త బెస్త గూడెం ప్రధానోపాధ్యాయులు, చందా భద్రయ్య , జడ్పీహెచ్ఎస్ మంగపేట జీవశాస్త్ర ఉపాధ్యాయులు మాధురి దేవి, ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల కొత్తూరు మోట్ల గూడెం ఉపాధ్యాయులు జబ్బ.రవి హాజరైనారు. కొత్త బెస్త గూడెం ఎంపీయుపిఎస్ హెచ్ఎం భద్రయ్య మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా ప్రజాస్వామిక నాయకత్వ విలువలను అర్థం చేసుకోగలరని అన్నారు. అలాగే పాఠశాలలో నిర్వహించే స్వయం పాలనా కార్యక్రమం వల్ల విద్యార్థులు బాధ్యత తీసుకోవడం, కలిసి పనిచేయడం, మంచి నిర్ణయాలు తీసుకోవడం వంటివాటిని అనుభవాపూర్వకంగా నేర్చుకుంటారని అన్నారు. మాధురి దేవి పాఠశాల పరిసరాలు అన్నీ పరిశీలించి, చక్కని ప్రశాంత వతావరణం ఉందని, ఇలాంటి ప్రశాంత వాతావరణం లో బాగా చదువు కొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. మరో అతిధి జబ్బ రవి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో స్వేచ్ఛగా, నిర్భయంగా తమతమ పత్రాల్లో లీనమై పనిచేసారని అన్నారు. పేదరికం పోవాలంటే బాగా చదువు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.అనుదీప్ ప్రధానోపాధ్యాయులుగా, భానుతేజ తెలుగు టీచర్ గా, జశ్వంత్ ఇంగ్లీష్, సుశాంత్ హిందీ, అశోక్ మాథ్స్, సోను ఫిజిక్స్, విగ్నేష్ సోషల్ టీచర్లుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు ఎం.బ్రహ్మ చారి, భిక్కులాల్, వేణు,లక్ష్మయ్య, చెంచయ్య, శ్యామ్ కుమార్, సమ్మారావు,క్రాంతికుమార్,పి.నరేష్, టి.నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చేయూత

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**
స్థానిక వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (శ్రీబీలీ) నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్ (దీవిళి) ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ వారు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి. సత్యనారాయణ గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేసిన డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షల సమయంలో ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 137 విద్యార్థులకు 2800 రూపాయల గల స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయడం జరిగింది.దీనిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు



పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ:**
పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యనందించడంలో మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు. సరైన వనరులు లేక ఏ విద్యార్థి చదువులో వెనుకబడ కూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్ పంపిణీ చేశాము. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఖిఖిఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్, జై సుజాత, బి జయరాం, గంగా , చెల్లెమ్మ , సిహెచ్ శేష నరసింహారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పుస్తకాలు అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# గాయపడిన దుప్పిని కాపాడి అటవీ అధికారులకు అప్పగించిన ఎంఇఓ గడ్డి శ్రీనివాస్.

మంగపేట ఫిబ్రవరి5, ప్రభాతవార్త.



ఏటూరునాగారం నుండి కమలాపురం మార్గంలో దుప్పుల గుంపు రోడ్ దాటుతోండగా ఇసుక లారీ ఢీ కొట్టడంతో ఒక దుప్పి ప్రాణాపాయ స్థితిలో ఉంది. అటువైపు వెళ్తున్న తాడ్వాయి గడ్డి శ్రీనివాస్ సృజన్ రాంబాబు మరి కొంత మంది చూసి వెంటనే. వారు దుప్పికి ప్రాథమిక చేసి అనంతరం ఇద్దరు బైక్ పైన ఏటూరునాగారం ఫారెస్ట్ ఆఫీస్ కు తీసుకొని వెళ్లి పశు వైద్యధికారి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి సూచనలు మేరకు గోపాల మిత్ర వలుసా శ్రీనివాస్ తో చికిత్స చేయించి అటవీ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వన్యప్రాణులు అడవి కి ఆభరణాలు వంటివి వాటిని కాపాడుకుంటేనే జీవ వైవిధ్యం సమతుల్యంగా ఉండి మానవ మనుగడ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సృజన్ రామన్నగూడెం రాంబాబు రామన్న గూడెం, దయానంద్ బీట్ ఆఫీసర్, ఏఎఫ్ ఆర్వో. అబ్దుల్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నారాయణ. బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసర ముయ్యాలమ్మ జాతరకు మంత్రి సీతక్కకు ఆహ్వానం

గోవిందరావుపేట ప్రభాతవార్త



మేడారం సమ్మక్క వనదేవత మేనకోడలు అయినటువంటి ముయ్యాలమ్మ జాతర ఈనెల 11/02/2026 14/02/2026 వరకు జరుగు జాతరకు పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి సీతక్కకి గురువారం గొంది వంశీయులు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. కుల పెద్ద గొంది రాంచందర్ (టీచర్),గొంది కిరణ్ ములుగు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు,చింత క్రాంతి మండల మండల కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు,ముద్దబోయిన రాము మాజీ సర్పంచ్,రమ, భూక్య సుమలత పసర గ్రామపంచాయతీ సర్పంచ్ లు మంత్రివర్యులు దనసరి సీతక్క కి ముయ్యాలమ్మ జాతర ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. గొంది వంశీయుల ఇలవేల్పు ముయ్యాలమ్మ జాతరకు రావడంతో పాటు జాతర అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి సీతక్క అన్నారు.

# జాగృతి ఫౌండేషన్ ద్వారా సైబర్ మోసాల పట్ల కళాజాత ప్రదర్శన

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంగణంలో గురువారం ప్రభుత్వ రంగ సంస్థ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలలో అవగాహన కొరకై నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా వీర్నాలకృష్ణ బృందం ఆన్లైన్ మోసాలు పట్ల అవగాహన కల్పించారు. మీకు లాటరీ తగిలిందని మీ ఏటీఎం కార్డు కొత్తగా వచ్చిందని మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఎకౌంటు నెంబర్ చెప్పమని ఫోన్ చేస్తే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తద్వారా మన అకౌంట్లో సొమ్ము కాజేసే అవకాశం ఉందని సైబర్ మోసాలు అరికట్టే విధంగా ప్రజల్లో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టి జి బి మేనేజర్ కె .సతీష్, ఫీల్డ్ ఆఫీసర్ సందీప్ అకౌంటెంట్ నవీన్ క్యాషియర్ మహేందర్, అటెండర్ స్వామి మరియు కళాకారులు పాల్గొన్నారు

# మిత్రుడికి మాతృవియోగం

**:అండగా నిలిచిన 199596 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు.**



**శాయంపేట, ఫిబ్రవరి 5,ప్రభాత వార్త :** కష్టాల్లో ఉన్న స్నేహితుడిని గుండెలకు హత్తుకుని, మేమున్నామంటూ 199596 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ సహచర మిత్రుడు దూలం శ్రీనివాస్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు.శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన దూలం శ్రీనివాస్ తల్లి మరణవార్త తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులు, శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తల్లిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న మిత్రుడికి ధైర్యం చెప్పారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా, తమ వంతు సహాయంగా బ్యాచ్ మిత్రులందరూ కలిసి సేకరించిన నగదును శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు.చదువు ముగించి 28 ఏళ్లు గడుస్తున్నా, నాటి స్నేహ బంధాన్ని గుర్తుంచుకుని ఆపదలో ఉన్న మిత్రుడి కోసం అందరూ ఏకమవ్వడం గమనార్హం.ఈ సందర్భంగా వారు శ్రీనివాస్ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని మిత్రులందరూ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 199596 బ్యాచ్‌కు చెందిన పలువురు మిత్రులు అన్న మహేందర్,కోగిల బిక్షపతి, చంద్రమోళి, కుమారస్వామి,పైండ్ల శంకర్,వావిళ్ళ తిరుపతి,బుస్స శ్రీనివాస్,ములుకనూరి చంద్రమోళి,డెంగు సంజీవరావు,రాసమళ్ళ వెంకట్ తదితరులు స్వయంగా పాల్గొని ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు.

# ఏటూర్‌నాగారం వార్త

# జిల్లా ఎస్పీ ని సన్మానించిన నాసిరెడ్డి సాంబశివరెడ్డి.

**మంగపేట ఫిబ్రవరి5, ప్రభాత వార్త.**



మేడారం మహా జాతర విజయ వంతం కావడంలో పోలీసుల పాత్ర అభినంద నీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబ శివరెడ్డి అన్నారు. గురువారం ఆయన ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి జిల్లా పోలీస్ బాస్ తో మాట్లాడుతూ మేడారం మహా జాతర విజయవంతం చేయడంలో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పోలీసు ఉన్నతాధికారుల సూచనలతో పోలీసులు విజయవంతంగా పనిచేశారని అన్నారు కోట్లాది మంది భక్తులు హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు సమర్థవంతంగా పనిచేశారని ప్రశంషించారు పోలీసుల సేవలు వెలకట్టలేనివని అన్నారు ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతర నిర్వహణ ప్రజా ప్రభుత్వంలో విజయవంతమైనదని అన్నారు.

# కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి.

మంగపేట ఫిబ్రవరి5, ప్రభాత వార్త.



మంగపేట మండలంలో ని గంపోనీగూడెంలో ఉన్న రైతు వేదికలో గురువారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు ఈరోజు మంగపేట మండలం లోని రైతు వేదిక వద్ద రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ ధవాఖాన ఖర్చుల నిమిత్తం మంగపేట మండలం లోని సుమారుగా 20 మంది లబ్దిదారులకు రూపాయలు9 లక్షల 91 వేల 500, చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ తోట రవీందర్ గారు, ఆర్ఐ లు శ్రీనివాస్, యేసుపాద్ధం గార్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారితో పాటుగా జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ఇంటి వద్దనే దరఖాస్తు స్వీకరించి ఎఫ్ఐఆర్ చేసిన దామెర ఎస్సై కొంక అశోక్

**దామెర ఫిబ్రవరి 5,ప్రభాత వార్త** బుధవారం పులుకుర్తి గ్రామానికి చెందిన బొల్లం బుచ్చి మల్లయ్య , అను అతను తన ఎడ్లను కొట్టుకొని పొలం దున్నటానికి కూలికి వెళ్లి పని అనంతరం గ్రామ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఎడ్లను కడుగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎద్దుతో సహా అట్టి వ్యక్తి కెనాల్ కాలువలో పడగా కాలువలో నీటి ప్రవాహం తగ్గిన అనంతరం గురువారం తెల్లవారుజామున బుచ్చి మల్లయ్య మరణించి కనిపించినాడు. మృతుడికి భార్య, బొల్లం మల్లికాంబ వారి కుటుంబ సభ్యులు దుఃఖ సంద్రం లో ఉండగా సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై ఇంటికి వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి శవ పంచనామా జరిపించి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు
## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రభాతవార్త సుబేదారి:

చదువుతో పాటు క్రీడలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీ జ్ ఖాన్ తెలిపారు. గురువారం జె ఎన్ ఎస్ లో జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు సమావేశానికి అజీజ్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ఏడాది సీఎం కప్ పోటీలు నాలుగు అంచాల పద్ధతి లో నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది ఐదు అంచల పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామ మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయాన క్రీడాకారుడు కావడంతో క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. విద్య వైద్యం తర్వాత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అన్ని క్రీడా వసతులు ఉన్నాయని, మంచి కోచ్ లు ఉన్నారని చెప్పారు. హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రీడాకారులు ఎదగడానికి ఇది తొలి



మెట్టని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా చూడాలని తెలిపారు. నియోజకవర్గస్థాయి సీఎంకు పోటీలు తొలిసారిగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈనెల 9 10వ తేదీల్లో జిల్లాస్థాయి పోటీ నిర్వహిస్తామని చెప్పారు. సీఎం కప్ లో రాష్ట్రస్థాయి పోటీల్లో గెలిచిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రైజ్ మనీ కూడా ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సారంగపాణి, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి తోట శ్యాం ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సృజన కాంత్, లిల్లీ ఫ్లోరెన్స్, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్, పీడీలు, పీఈ టీలు, కోచ్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

ధర్మసాగర్ ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త)



:పేద వర్గాల సంక్షేమమే లక్ష ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వేలేరు, ధర్మసాగర్ రైతు వేదికల్లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి ్మ-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి 26 మందికి రూ.26,03,016, ధర్మసాగర్ మండలానికి 69 మందికి రూ.69,08,004, రాంపూర్ గ్రామానికి 6 మందికి రూ.6,00,696 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు సంబంధించిన అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

ప్రభాతవార్త సుబేదారి:

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం, ముందస్తు జాగ్రత్తలపై చైతన్యం కల్పించడం పై ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సు కు మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో సర్జన్ డా. సునీల్ నాగులు పాల్గొని, క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమయానుకూల వైద్య పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరంగా మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గౌరవనీయులు డా. అప్పయ్య హాజరై, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ నిర్మల , ఆర్.ఎం.ఓ మంజుల అలాగే



మెడికవర్ హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ మరియు ఈహెచ్ఎస్ పథకాల ద్వారా క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ధర్మపురం గ్రామ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ధర్మసాగర్ జనవరి 5 ( ప్రభాతవార్త



):హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామానికి చెందిన కొత్తపెల్లి శ్రావణి గురువందల దివ్య మేకల శ్వేత కంకటి ప్రత్యూషలకు తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కళ్యాణ లక్ష్మి ్మ పథకం కింద మంజూరైన చెక్కులను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ధర్మపురం గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమాదేవి రఘోతంరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించడమే లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి ్మ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్య నాది స్వామి ఆలయ మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరన

ధర్మసాగర్ ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త )

:ముప్పారం గ్రామంలోని పురాతన శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలు 2026 పోస్టర్‌ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉత్సవాల్లో భాగంగా 15వ తేదీ ఉదయం 5 గంటల నుండి రుద్రాభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు కళ్యాణ మహోత్సవం, రాత్రి 9 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు 16వ తేదీ మహా అన్నదానం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటిపల్లి



రేణుక వెంకట్ ఉపసర్పంచ్ తాళ్ళపల్లి కుమారస్వామి ధర్మసాగర్ తహశీల్దార్ సదానందం ఆర్ ఐ అనిత మాజీ ఎంపిటీసి పెద్ది శ్రీనివాస్ ఆలయ పునర్ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర కమిటీ అధ్యక్షులు కొన్నే రవీందర్ రెడ్డి కార్యదర్శి గుంటిపల్లి సంపత్ కుమార్ సులుగూరి రాజు గ్రామ పెద్దలు చామల మహేందర్ రెడ్డి గొనేల రాజయ్య కోతి సాంబరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

ధర్మసాగర్ జనవరి 5 (ప్రభాతవార్త )



:హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎం జి ఎన్ ఆర్ .ఇ.జి.ఎస్ ) ఆధ్వర్యంలో చెరువు కాలువ పునరుద్ధరణ పనులను సోమవారం ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిల్పురి సూర్యనారాయణ ఫీల్డ్ అసిస్టెంట్లు లావుద్య బిక్షపతి గూటం రవీందర్ వెంకటయ్య సాంబయ్య రాజయ్యతో పాటు పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు మరింతగా చేపడతామని గ్రామ ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

## మిత్రుడికి మాతృవియోగం

శాయంపేట,ఫిబ్రవరి 5,ప్రభాత వార్త

:కష్టాల్లో ఉన్న స్నేహితుడిని గుండెలకు హత్తుకుని, మేమున్నామంటూ 199596 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ సహచర మిత్రుడు దూలం శ్రీనివాస్ తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు. శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన దూలం శ్రీనివాస్ తల్లి మరణవార్త తెలుసుకున్న పాఠశాల పూర్వ విద్యార్థులు, శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తల్లిని కోల్పోయిన దుఃఖంలో ఉన్న మిత్రుడికి ధైర్యం చెప్పారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా, తమ వంతు సహాయంగా బ్యాచ్ మిత్రులందరూ కలిసి సేకరించిన నగదును శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు. చదువు ముగించి 28 ఏళ్లు గడుస్తున్నా, నాటి స్నేహ బంధాన్ని గుర్తుంచుకుని ఆపదలో ఉన్న మిత్రుడి కోసం అందరూ ఏకమవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా వారు శ్రీనివాస్ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని మిత్రులందరూ ప్రార్థించారు.

## నేడు కౌకొండ రైతులకు పరిహారాలు అందాలంటే పంట నమోదు తప్పనిసరి.

.నడికుడ,ఫిబ్రవరి 05(ప్రభత వార్త)



:అన్నదాతలకు ప్రకృతి వైప రీత్యాలు ఎదురైనప్పుడు ఆదుక ోవాలన్నా, పండించిన పంటను కొను గోలు కేంద్రాల్లో విక్రయించాలన్నా, మద్దతు ధర లభించాలన్నా పంట సమాచారం తప్పనిసరి కాబట్టి రైతులు తాము సాగు చేసిన పంటల వివరాలను నేడు అనగా 06/02/26 రోజున ఉదయం 10 గంటలకు కౌకొండ గ్రామపంచాయతీలో ఏఈఓ ఎస్ గోపీనాథ్ వద్ద నమోదు చేసుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు తెలియచేశారు. 202526 ఖరీఫ్ సీజనుకు సంబంధించి రైతులు సాగు చేసిన పంటల సమాచారాన్ని నమోదు చేయాలి. గడువు మీరితే యాప్‌లో సమాచారం స్వీకరించక సాగుదారులు నష్టపోయే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఊరికోసం ఎకరంన్నర భూమి దానం

## దాత సదాశివుడి ఉదారతని అభినంధించిన గ్రామస్థులు



వర్ధన్నపేట/వరంగల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి కోసం ఎకరం ఇరువై గుంటల స్థలాన్ని దానం చేయడం హర్షించ దగ్గ విషయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సదాశివుడు అనే వ్యక్తి మా బడి పాఠశాల స్థలాన్ని ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత అన్నదమ్ములే సెంటు భూమి కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఈ రోజుల్లో, సామాజిక బాధ్యతతో కోట్లాది రూపాయల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించడం గొప్ప విషయమని అన్నారు. గ్రామంలోని మా బడి స్థలాన్ని ఎకరం ఇరువై గుంటలు గ్రామ అభివృద్ధి కోసం దాత వన్నాల కవిత సదాశివుడు దంపతులు గ్రామపంచాయతికి అందజేయడం అభినంద నీయమని కొనియాడారు. మూతపడి ఖాళీగా ఉన్న పాఠశాల స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం గ్రామ పంచాయతీకి అప్పగించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ స్థలంలో మహిళల అభివృద్ధి కోసం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను అందజేసిన ఈ స్థలంలో గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా శాశ్వత ప్రయోజనం చేకూరేలా చూడాలని దాత సదాశివుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కార్యదర్శి రామారావు, వార్డు సభ్యులు మహిళ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పెద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయండి

### జిల్లా మంత్రి,కుడా చైర్మన్ లకు వినతి పత్రం అందజేసిన గ్రామ కమిటీ

వరంగల్ సిటి ఫిబ్రవరి5 ప్రభాతవార్త



జాన్ పీరీల్ ఆదర్శ నగర్ వద్ద పెద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చెపట్టాలని జిల్లా మంత్రి కొండా సురేఖ,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి లకు గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దలు వినతి పత్రం అందజేశారు.జాన్ పీరీల్ ఆదర్శనగర్ గ్రామం వద్ద నిర్మిస్తున్న పెద్ద బ్రిడ్జి పనులు కొంత కాలంగా నిలిపివేయడం జరిగింది.కొంత మంది స్వార్థం తో తప్పుడు సమాచారం ఇచ్చి పనులు నిలిచిపోయేలా ప్రయత్నాలు చేస్తున్నారని జిల్లా మంత్రి కొండా సురేఖ,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి లకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వివరించారు.ఒక వేళ పెద్ద బ్రిడ్జి పనులు నిలిచి పోతే చుట్టూ ఐదారు గ్రామాలైన జాని పీరీల్, ఆదర్శనగర్,స్తంభంపెల్లి, వెంకటపూర్,వసంత పూర్ లకు ఈ దారి గుండా పెద్ద వాహనాలు వచ్చే అవకాశం లేకుండా పోతుందని దానితో తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.30 ఫీట్ల పెద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పై ఇచ్చిన తప్పుడు సమాచారం పై విచారణ చేపట్టి ఆగిన పనులు పూర్తి చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు.అనంతరం మంత్రి కొండా సురేఖ,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి లు సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో కమిటీ వేసి సమస్యను పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు మహ్మద్ జాని,అధ్యక్షులు గోపగాని శంకర్,ప్రధాన కార్యదర్శి షేక్ మాషుక్,రావుల యాదగిరి,హిమయతుల్లా, మాజీ ఎంపీటీసీ శామీమ్ బేగం,వర్కింగ్ ప్రెసిడెంట్ యం.డి తాజొద్దీన్, నిమ్మకాయల రాజు, సలహదారులు నర్సింహా రేడ్డి,శ్రీనివాస్,నాజీర్, రహ్మాత్,సాధిక్, శ్రీను, యాకుబ్,రబ్బానీ,ఇమ్రాన్, మాసుద్ పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్త,వైద్యాధికారు లు సమయపాలన పాటించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు

వరంగల్ సిటి ఫిబ్రవరి5 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడారు.జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికలను ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారము సేవలందించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు.ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయముతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని, ఎవరైనా సమయపాలనను పాటించకుంటే వారి పైన పై అధికారులకు నివేదికలు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ డిఎంహెచ్వో నర్సంపేట మాట్లాడారు.జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.త్వరలో క్యాన్సర్ వ్యాధి రాకుండా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడానికి వెంటనే ప్రారంభించాలని కోరారు.జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి అసంక్రమిత వ్యాధుల ను గుర్తించి,చికిత్సలు అందించి ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.వైద్యాదుకారులు 31 లోగా టార్గెట్ ను పూర్తి చేయాలని అన్నారు.డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి మాట్లాడారు. జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి మాతా శిశు మరణాలు లేకుండా చూడాలని కోరారు.గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా అవగాహన కల్పించాలని, అలాగే లింగ నిర్ధారణ చేసిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్షయ వ్యాధి నివారణ చేసి క్షయ వ్యాధి లేని జిల్లా గా ముందు వరుసలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పలువురు వైద్య అధికారులు పాల్గొన్నారు.





## ప్రచారంలో దూసుకపోతున్న కాంగ్రెస్

### -19వ వార్డు అభ్యర్థిని చిందిరాల అరుణజ్ఞానేశ్వర్

### -గెలుపు ఖాయమంటున్న 19వ వార్డు ప్రజలు

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల వేళ ప్రచార జోరు ఊపందుకుంది. మున్సిపాలిటిలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన చిందిరాల అరుణజ్ఞానేశ్వర్ ప్రచారంలో దూసుకపోతున్నారు. ప్రత్యర్థి అంచనాలకు మించి ప్రచారంలో దూకుడుపెంచారు. గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను ప్రచారం చేస్తూ తనను గెలిపిస్తే రాబోయే రోజుల్లో 19వ వార్డును మరింతగా అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. గతంలో కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పట్టణ ప్రజలకు స్వచ్ఛందంగా నిత్యవసర సరుకులతో పాటు పండ్లు, తదితర సామాగ్రి అందజేశానన్నారు. అతివృష్టితో నష్టపోయిన ప్రజానీకానికి కుటుంబానికి సరిపడే బియ్యం, పప్పు, దుస్తులు తదితర వస్తువులను అందించామని తాము చేసిన అభివృద్ధి పనులే తమను వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఏ పదవి లేకున్నా అన్నా అంటే నేనున్నా అని నిత్యం ప్రజల మద్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఆహర్నిశలు కృషిచేశానని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు ఉమామురళినాయక్ ఇంటింటి ప్రచారంలో పాల్గొనడంతో ప్రతి ఒక్కరు అరుణజ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమంటూ చర్చించుకుంటున్నారు. అనంతరం ఉమామురళినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే 19వ వార్డు అభ్యర్థిని చిందిరాల అరుణజ్ఞానేశ్వర్ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## నేడు కేయూలో కే హబ్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ టి.హబ్ సంయుక్తంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్మెంట్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థుల కోసం ఈనెల 6వ తేదీ (శుక్రవారం) ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఓరియంటేషన్ సెషన్ నిర్వహిస్తున్నట్టు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, గౌరవఅతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పాల్గొననున్నారు. అలాగే, హైదరాబాద్ ఏఐసీ టి-హబ్ ప్రతినిధులు రాజేష్ కుమార్ అడ్ల, శ్రవణ ఏర్గల, చైతన్య శ్రవణ్, మోహమ్మద్ హఫీజుద్దిన్ పాల్గొననున్నారు. క్యాంపస్లోని విద్యార్థులు పాల్గొనాలని రూసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి కే.హబ్ డైరెక్టర్ ఆచార్య టి. సవితా జ్యోత్స్న సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.



## గెలుపుదిశగా 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి

### -ప్రచారంలో జోరందుకున్న మూడు బాలు

మహబూబాబాద్ టౌన్,పిబ్రవరి5,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 17వ వార్డు అభ్యర్థి మూడు బాలు సిపిఎం మద్ధతుతో విస్తృతంగా ప్రచారం చేశారు. వార్డు ప్రజలను కలసి వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామి ఇస్తూ తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. 17వ వార్డులో ప్రజలు బాలుకు అడుగడుగునా నీరాజనాలు పలుకుత ున్నారు. వార్డులో ఎలాంటి సమస్య వచ్చినా దగ్గరుండి సమస్యను పరిష్కరిస్తానని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అంతేగాకుండా మహబూబాబాద్ మున్సిపాలిటి పీఠం తనకే దక్కబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు వార్డు ప్రజలు అండగా నిలుబడి భారీ మెజార్టీతో గెలిపిస్తే 17వ వార్డుకు అధిక నిధులు కేటాయించి మరింత అభివృద్ధి పథంలో నడిపి స్తానని సూచించారు. తన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేల మన సంపద..!

**- స్థిరమైన వ్యవసాయమే లక్ష్యం**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నేల మన సంపద.. దాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రత" అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. భూమి ఆరోగ్యం పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, స్టేషన్‌ఘనపూర్ మండలంలో గురువారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాంను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడంవల్ల నేలకాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేలసార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించవచ్చని, దీనివల్ల పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేలకాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పొలాల నుండి లేదా పరిసర రైతుల పొలాల నుండి నేల నమూనాలను సేకరించాలని, అలాగే ఈ అంశాన్ని తమ తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతీరైతు తప్పనిసరిగా నేలపరీక్ష చేయించుకొని, సిఫారసుల ప్రకారం ఎరువుల వినియోగం చేసేలా విద్యార్థులు తమపరిసరాల రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూసార పరిరక్షణ అలాగే వివిధ రకాల నేలల గురించి విద్యార్థులకు ఉన్న అవగాహనను కలెక్టర్ పరీక్షించారు. అదేవిధంగా దిక్సూచి కార్యక్రమం ఎలా అమలు అవుతుంది, పిల్లలకు అందించే ఐరన్ టాబ్లెట్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వివరించిన నేల నమూనా సేకరణ విధానాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

**- విద్యార్థుల నమోదు - డిజిటల్ శిక్షణ..:**

ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా 50మంది విద్యార్థులను



స్కూల్ సాయిల్ హెల్త్‌కార్డ్ లాగిన్‌లో నమోదు చేశారు. ఈ విద్యార్థులు తమ పొలాల నుండి లేదా సమీప పొలాల నుండి నేల నమూనాలను సేకరించనున్నారు. నేల నమూనా సేకరణలో పాటించాల్సిన డు అండ్ డోంట్స్‌ను వివరంగా తెలియజేశారు. సేకరించిన నమూనాలను సాతీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదుచేసే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను నేల ఆరోగ్య అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ, వారిద్వారా రైతు కుటుంబాల్లో శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, ఆర్డీవో వెంకన్న, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత, సుగుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిభ, అనిత పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

భూసేకరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆధ్వర్యంలో భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో వివిధ దశల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. యూనిట్-। పరిధిలో అవార్డు, పీఎన్ దశలో, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియకు సంబందించిన అవార్డు విచారణను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, సర్వేయర్లతో కలిసి గ్రామాల వారీగా సంయుక్త తనిఖీల ద్వారా ఒకవారంలోపు పూర్తి చేయాలని, పెగ్ మార్కింగ్ పనులను ఒక నెలలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే యూనిట్-॥ పరిధికి సంబందించి పెండింగ్‌లో ఉన్న వివిధ పనులను ఒకవారంలోపు, పెగ్ మార్కింగ్‌ను ఒక నెలలోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను కలెక్టర్ జారీచేశారు. ౨ ంవెన్యూ డివిజనల్ ఆఫీసర్, జనగామ పరిధిలో అవార్డు దశలోఉన్న భూసేకరణ పెండింగ్‌లో పనులను వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చీటకోడూరు ఆర్ఎంసీ సంబంధించి అవార్డు విచారణను సర్వే పేమెంట్ వెరిఫికేషన్ టీం" ద్వారా ఇరిగేషన్, రెవెన్యూ



శాఖల అధికారులు సర్వేయర్లతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా అశ్వరావుపల్లి ఆర్ఎంసీ కు సంబంధించిన భూసేకరణను కూడా వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక ఉప కలెక్టర్ (ఇరిగేషన్ ప్రాజెక్టులు) యూనిట్-। అండ్ ॥, చీఫ్ ఇంజనీర్ (వరంగల్), సూపరింటెండింగ్ ఇంజనీర్, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకే సీఎం కప్‌పోటీలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యార్థులు, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేం దుకు ప్రభుత్వం సీఎంకప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సీఎంకప్‌లో భాగం గా జడ్పీహెచ్ఎస్ స్టేషన్‌ఘనపూర్‌లో ఏర్పాటు చేసిన నియోజక వర్గస్థాయి క్రీడా పోటీలను గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రారంభించారు. విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతోనే గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లాస్థాయిల్లో సీఎంకప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడలపట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడల్లో గెలుపు, ఓటములు



సహజమని క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఫిజికల్ ఫిట్‌గా ఉండాలని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రతీ ఆటకి సంబందించి ఒక టెక్నిక్ ఉంటుందని, దాన్ని గ్రహించి ఫోకస్ పెడితే క్రీడల్లో రాణించవచ్చన్నారు. ఔత్సాహిక క్రీడాకారులు సీఎంకప్ ద్వారా తమ క్రీడాప్రతిభను ప్రదర్శించుకునే గొప్పఅవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోట ద్వారా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలలో సెటిల్‌అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. సీఎం కప్‌లో భాగంగా నిర్వహించే కబడ్డీ, వాలిబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ చెస్ తదితర పోటీల్లో గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిల్లో జరిగే పోటీల్లో తమ ప్రతిభని చూపనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్యశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాలల పిఈటిలు పాల్గొన్నారు.

### క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

తరిగొప్పుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం, వికాసం కలుగుతాయని ఎంపీడీవో బి.లావణ్య, గ్రామ సర్పంచ్ జ్యోతిరెడ్డి, ఎంఈఓ ఎన్.జానకి అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ సందర్భంగా నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, చెస్, కరాటే పోటీలలో మండలస్థాయి ప్రతిభ కనబరిచిన బాలుర, బాలికల విభాగం క్రీడాకారులకు బుధవారం బహుమతుల ప్రధానం చేశారు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంకప్ క్రీడా పోటీలు ప్రారంభించిందని, యువత క్రీడలను వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఏఎస్ఐ సంజీవరావు, కార్యదర్శి భాగ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు సుమలత, శైలజ, విక్రాంత్, కొయ్యడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## 27వార్డులో విస్తృతప్రచారంలో దూసుకెళ్లుతున్న జైన రమేష్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైన రమేష్ ఇంటింటా ప్రచారంలో దూసుకెళ్లుతున్నారు. గురువారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యర్తలతో కలిసి వార్డుల్లోని ప్రతీ ఇంటింటా, ప్రతీ షాపులో ప్రచారం నిర్వహిస్తుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈసందర్భంగా అభ్యర్థి జైన రమేష్ మాట్లాడుతూ వార్డు పరిధిలో డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌళిక సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి కృషిచేసేందుకు ఎల్లప్పుడు ముందుంటానని, 27వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టంచేశారు. అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ఎజెండాఅని, తనకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జైన రమేష్ ప్రజలను కోరారు. ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోపాల్గొని ప్రచారం ఉత్సాహంగా కొనసాగించారు.

## తల్లుల పిల్లల ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మీ



బచ్చన్నపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

తల్లుల పిల్లల ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మీ అని కొన్నే గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు. కొన్నే గ్రామ అంగన్వాడి సెంటర్లో ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత పాల్గొని తల్లులు ఆరోగ్యంగా ఉండాలని పలు సూచనలు చేశారు. మంచి రుచికరమైన ఆహారము, బలవర్ధకమైన ఆహారము అంగన్వాడీ నుంచి వచ్చే గుడ్లు, పాలు తీసుకోవాలని, పిల్లలకు కూడా సరైన సమయంలో ఆహారము, గుడ్లు, పాలు అందించాలని అంగన్వాడీ టీచర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ ఉషారాణి, భోగ విజయ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

### డెలివరీల సంఖ్యపెరిగే విధంగా అవగాహన కల్పించాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య పెరిగేవిధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను గురించి ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను రివ్యూ చేయడంతో పాటు రికార్డులు పరిశీలించి అయన సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీల్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కమల్ హాసన్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ప్రీతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్‌కిషన్, హెచ్ఈఓ ప్రభాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అభివృద్ధికి నాంది పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆర్పిఐ బొజ్జతారకం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జ తారకం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ సీనియర్ నాయకుడు శ్రీరాముల పైడి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము పేదవాళ్లకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా స్థానిక



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో జరిగే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని నర్సంపేట పట్టణ అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా నర్సంపేట పట్టణ ప్రజలను కోరుతూ ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం సాంఘిక సంక్షేమ ఉపాధి రంగాలలో మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డితో సాధ్యమని తెలుపుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధిని చూసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రజలందరూ ముందుకు వచ్చి గెలిపించవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జ తారకం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శులు లావుడియా మధుకర్ నాయక్, ఎండి సాహిదా, శ్రీరాముల పైడి, గునిగంటి రమేష్, మంచాల వెంకటేశ్వర్లు, రుద్రారపు హేమలత, బుర్రి సాంబలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నర్సంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి మా మద్దతు తెలుపుతున్నట్లు టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశ పార్టీ కార్యాలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం ప్రజల ఆగ్రహానికి గురి అయిందని గుర్తు చేశారు గత పాలనలో గత ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోకుండా కేవలం కుటుంబ



దోపిడీతో లక్షల కోట్లు దోపిడీ చేసింది అన్నారు నాడు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతోనే ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. స్థానిక సంస్థలలో మున్సిపాలిటీలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి పరచాలని ఖచ్చితమైన ప్రణాళికలతో పనులన్నీ పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. అభివృద్ధి పరచాలని ఖచ్చితమైన ప్రణాళికలతో పనులన్నీ పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. టీజేఎస్ రాష్ట్ర కమిటీ నిర్ణయం వరకు వరంగల్ లోని అన్ని మున్సిపాలిటీలలో తెలంగాణ జన సమితి పార్టీ తమ సంపూర్ణ మద్దతు ను కాంగ్రెస్ పార్టీకి ప్రకటించింది అన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ తమ సంపూర్ణ మద్దతు ను ప్రకటించింది అన్నారు. గత ప్రభుత్వం పాలనలో దగాపడ్డ తెలంగాణ అమరవీరుల కుటుంబాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బోనగాని రవీందర్, సాయికుమార్, మహబూబ్ అలీ, సందాని, గుర్తి సంజీవ, గిరిజాల రాజేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# అందని ద్రాక్ష పండుల కేంద్ర బడ్జెట్

**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా రంగానికి అందరి ద్రాక్ష పండులా ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొరేటీ కరణ చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను పూర్తిగా పక్కకు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇలాంటి అందరి ద్రాక్ష పండు లాంటి బడ్జెట్ విడుదల చేసింది అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్




పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి నిరాశ మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ. 1,39,289కోట్ల కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే విద్యారంగానికి కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. జిడిపి లో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యయానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ విడుదల చేసింది అన్నారు. ఈ విధంగా విద్య పేద మధ్య తరగతి వర్గాలకు రాబోయే రోజుల్లో అందకుంట పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి విద్యారంగానికి బడ్జెట్లో పెద్దపీట వేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సాగర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్కల్ చెడలో ఉపాధి హామీ పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ పరిధిలోని హారియా నాయక్ తండా శివారులో గల ఇస్లావత్ స్వామి మొట్ల కుంట వరకు గల కాలువలను చేపట్టారు. గ్రామ సర్పంచ్ భూక్య సురేష్ బుజ్జి మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఉపాధి పనులు లభిస్తాయి అన్నారు రోజువారి ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం



చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత, వార్డు సభ్యులు తూటి రాణి, చిన్న శ్రీను, బాధవత్ సురేష్, భూక్య నవీన్, కోరే మల్లయ్య, టిపి సురేందర్, మహిళలు గంట శశిరేఖ, కోరె ప్రమీల, బోనగల రజిత, కోరె మహేశ్వరి, కాటి కవిత, గుమలాపురం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు..

# నర్సంపేట వార్త

## విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

పదవ తరగతి విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించాలని డిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నల్లబెల్లి నందిగామ నారక్కపేట శనిగరం రుద్రగూడెం మేడపల్లి తోపాటు రంగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు డిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా విజయ పదం స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే అనుభవము అంకితభావము అర్హత గల ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి నిరుపేద విద్యార్థులకు అవసరమైనటువంటి అత్యంత నాణ్యతతో కూడినటువంటి స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. గతంలో ములుగు జిల్లాలో మాత్రమే ఈ కార్యక్రమం జరిగిందని ప్రస్తుతం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో సైతం ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి





**నల్లబెల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

చివరి ఆయకట్టవరకు సాగునీరు అందించి రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ తొలిప్రాధాన్యతని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ శివారు గోదావరి జలాల లింక్ మెయిన్ కెనాల్ నుండి సాగునీటిని గురువారం ఎమ్మెల్యే దొంతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో భాగంగా నల్లబెల్లి మండలంలోని చెరువులను నింపేందుకు ఈ నీటిని విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ గోదావరి జలాల ద్వారా సుమారు 5000 ఎకరాల పైచిలుకు సాగునీరు అందించనున్నట్లు అదే విధంగా చివరి ఆయాకట్ట వరకు నీరందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇది రైతు పక్షపాతిగా వ్యవహరించే ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కుమారస్వామి, ఎస్ఈ స్వామి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఈ.ఈ.లు నారాయణ, సుదర్శన్, డి ఈ యశ్వంత్, ఏఈ లతోపాటు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇఫ్తార్ శేఖర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన హమాలీ కార్మికుడు దుగ్గి రమణారెడ్డి తల్లి దుగ్గి కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. నెక్కొండ మాజీ ఎంపీపీ, రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోలబోయిన వీరస్వామి, ఈదునూరి వెంకన్న, కందిక శ్రీనివాస్, దుగ్గి వెంకన్న, బొల్లపెల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ గురువారం పరామర్శించి ఓదార్చారు. అందుకు తండా గ్రామానికి చెందిన బానోతు మంగ్య నాయక్, కటకం లలిత, గుంటూరు పల్లి గ్రామానికి చెందిన నిమ్మగడ్డ కార్తీక్ లు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ తో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, సీనియర్ నాయకుడు కూర మైపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి తిరుపతి, అప్పారావు, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య మోహన్ నాయక్, సదయ్య, భూక్య సమ్మయ్య, లావుడ్య రాకేష్ నాయక్, నాయకులు సురేందర్, శీలావతి, రాజు, పింకు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్ చెస్ పోటీలో జిల్లాస్థాయికి ఎంపికైన లవన్ బాబు

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ చెస్ పోటీలో మండల కేంద్రానికి చెందిన మాటూరి లవన్ బాబు విజేతగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలోని క్రీడాకారులు లవన్ బాబు ను ప్రశంసలతో ముంచేత్తారు. శనివారం జరిగే నియోజకవర్గ స్థాయి పోటీల్లో చెస్ క్రీడలో లవన్ బాబు ప్రాతినిథ్యం వహించనున్నారు.

## ఫారెస్ట్ అధికారులు వేస్తున్న ఫెన్సింగ్ నిలిపివేయాలని మంత్రికి వినతి

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా ఎస్ ఎం కొత్తపల్లి భూములపై ఫారెస్ట్ అధికారులు వేస్తున్న ఫెన్సింగ్ నిలిపివేయాలని కోరుతూ మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ గ్రామస్తులతో కలిసి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఫారెస్ట్ డి ఎఫ్ ఓ కు ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో గ్రామస్తులు పాత లింగయ్య, ఆరేపల్లి నరసయ్య, తదితరులు ఉన్నారు.



## జాతీయ క్రీడల్లో కాంస్య పథకం సాధించిన దుర్గం మహేష్

### ప్రశంసించిన ఆర్టీసీ యాజమాన్యం

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:



భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న దుర్గం మహేష్ జాతీయ క్రీడల్లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించి, భూపాలపల్లి ఆర్టీసీ ఖ్యాతిని చాటారు. ఏడవ జాతీయ క్రీడలు రాజస్థాన్ లోని అజ్మీర్ లో జరిగిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుండి ప్రాతినిధ్యం వహించిన కానిస్టేబుల్ దుర్గం మహేష్ షాట్ పట్ లో అత్యంత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కాంస్య పతకాన్ని సాధించారు. తెలంగాణ ప్రాంత ఆర్టిసి సంస్థను భూపాలపల్లి డిపోలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ దుర్గం మహేష్ కాంస్య పథకం సాధించి ఖ్యాతిని చాటారు. ఈ మేరకు భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్, డ్రైవర్స్, కండక్టర్లు, సిబ్బంది మహేష్ ను అభినందించారు. భవిష్యత్తులో మహేష్ మరెన్నో పథకాలను సాధించాలని ఆకాంక్షి ంచారు.

## సాంస్కృతిక వికాసానికి యువజన ఉత్సవాలు

### - కేయూ వీసీ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే ప్రధాన వేదికలుగా యువజనోత్సవాల కార్యక్రమాలు నిలుస్తాయని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం 2047 విజన్ సాధన దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పెంపొందించడంలో ఇటువంటి ఉత్సవాలు విశేషంగా దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవంలో 13 అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరిజ్యోతి మాట్లాడుతూ యువజన ఉత్సవాల నిర్వాహణ బాధ్యతను ఆర్ట్స్ కళాశాలకు అప్పగించడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఇస్తారి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా మిమిక్రీ కళాకారుడు వెంకీ తన ప్రదర్శన ద్వారా యువతలో ఉత్సాహాన్ని నింపారు. ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## ఈనెల 7న కేయూలో మెగా జాబ్‌మేళా

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

కే.యులో ఈనెల 7న మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరించిన కేయూ విసి ఆచార ప్రతాపరెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ (శనివారం) ఉదయం 7:30 నుండి సాయంత్రం 4:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్‌సంచాలకులు డాక్టర్ చిర్రారాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వైస్ చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాబ్ మేళా 2023, 2024, 2025, 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో రాత్రి షిఫ్ట్‌లో పని చేయాల్సి ఉంటుంది. ప్రారంభ వేతనం 15,000 నుండి 20వేల వరకు ఉండనున్నట్లు తెలిపారు. మొత్తం 400మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగాజాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి వెంటనే నియామక పత్రం ఇవ్వబడనుంది. డాక్టర్ చిర్రారాజు తెలిపారు. ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య రాజేందర్‌కట్ల, ఆచార్య ఎస్.నరసింహా చారి, ఆచార్య మామిడల ఇస్తారి, ఆచార్య వై.వెంకయ్య, డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, రాకేష్ ల్యాదేల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.





## అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించబోయే రైతు సంక్షేమ పథకాలు, రైతు చట్టాలపై అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన సదస్సుకు రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. అవగాహన సదస్సుకు రైతులు అత్యధిక సంఖ్యలో హాజరై రైతు చట్టాలకు సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలుసుకోగలరని సర్పంచ్ తౌటమ్ లక్ష్మి కోరారు.

## నేడు చిట్యాల లో సీఎం కప్ నియోజకవర్గస్థాయి క్రీడోత్సవాలు

### ఆర్డీవో హరికృష్ణ.

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :



నేడు సీఎం కప్ నియోజకవర్గ క్రీడోత్సవాలను చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని సీఎం కప్ చైర్మన్ ఆర్డిఓ హరికృష్ణ, క్రీడలకు కన్వీనర్ ఎంఈఓ కోడెపాక రఘుపతి లు తెలిపారు. జిల్లాలోని 8 మండలాలైనా చిట్యాల, మొగుళ్ళపల్లి, టేకుమట్ల, ఘన్ పూర్, కొత్తపెల్లి కోరి, రేగొండ, శాయంపేట, భూపాలపల్లి మండలాలలో జరిగిన మండల స్థాయి క్రీడల్లో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడాంశాలలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని పిఎసిఎస్ క్రీడా మైదానంలో నిర్వహించబడే నియోజకవర్గ సీఎం కప్ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ పిడి సాంబమూర్తి , ఎంపీ ఓ రామకృష్ణ లు ఉన్నారు. నియోజకవర్గ స్థాయి క్రీడలు చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించబడడం హర్షదాయకమని సర్పంచ్ తౌటం లక్ష్మి అన్నారు. క్రీడలకు సంబంధించిన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని సర్పంచ్ తౌటం లక్ష్మి కోరారు.

## పోగొట్టుకున్న నాలుగు మొబైల్ సెల్ ఫోన్ ల అప్పగింత

చిట్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త ;



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను ఆధునిక సాంకేతికతను ఉపయోగించి బాధితులకు సెల్ ఫోన్ లను అప్పగించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన సర్వ శరత్ కుమార్, అనుప మహేష్, దువ్వల ప్రవీణ్, కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ కు చెందిన మేకల గణేష్ లు తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకొన్నట్లు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ లాల్ సింగ్ సీఈఐ ఆర్ పోర్టల్ తో గత రెండేళ్ల క్రితం పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను గుర్తించి, స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం బాధితులకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. మొబైల్ ఫోన్ లను గుర్తించిన కానిస్టేబుల్ లాల్ సింగ్ ను ఎస్సై శ్రావణ్ కుమార్ అభినందించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా యూరియా పంపిణి

## -జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సరిత

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

జిల్లాలో ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా యూరియా పంపిణీ జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి బి.సరిత తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం, కళ్యాణ్ ఫర్టిలైజర్‌లో యాప్ ద్వారా రైతులతో ముఖాముఖిగా మాట్లాడి ఎరువుల యాప్ ఉపయోగం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జనవరి 29నుండి ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. వారం రోజుల్లో



25,107మంది రైతులు 1,05,031 యూరియా సంచులను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 81,010సంచులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి పంట రకాన్ని బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా ఏ సొసైటిలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్‌లో పట్టాపుస్తకాలు లేని వారు, కౌలు రైతులు బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. డీలర్లు, సహకార సంఘాల వారు యాప్‌లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. యాప్‌తో క్యూలైన్‌లో నిలబడే అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని, యాప్ సులభతరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు అజ్మీరా శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## బయ్యారం మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్‌ల ఫోరం

బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 5.



బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చింత ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో దీపిక, తహశీల్దార్ నాగరాజు, గార్ల బయ్యారం సీఐ రవీందర్, యస్ఐ తిరుపతిలను సర్పంచ్ ల ఫోరం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి అధికారులను శాలువాలతో సత్కరించి మండలంలోని ప్రధాన సమస్యలను వారి దృష్టికీ తీసుకోచ్చారు. అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు దరావత్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్జ భద్రయ్య, సర్పంచులు బొల్లి జయంతివెంకటకృష్ణ, కాయం వరలక్ష్మీ ౣ, వర్స దీపప్రకాష్ దొర, కొర్స సుమలత నరేష్, గూగులోత్ శాంతికిషన్ నాయక్, యాలం రేవతి, బొర్రా కృష్ణ, సొలం బాలకృష్ణ, హలవత్ నీలమ్మబాలు, బిజ్జా సాంబయ్య, సవలం కృష్ణకుమారి, భూక్య కవితశ్రీను, గూగులోత్ లలిత మహేష్, అజ్మీరా దేవుజీ, ఎట్టి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో గ్రామాలకు నీటి కొరత ఉండకూడదు

### వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారి భావన

వర్ధన్నపేట/వరంగల్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రానున్న ఎండాకాలంలో ఎలాంటి మంచి నీటి ఇబ్బందులు ఉండ కూడదని వర్ధన్నపేట మండల పంచాయతీ అధికారి భావన తెలిపారు. గురువారం మండల పరిధిలోని గ్రామాల్లో సంభంధిత సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలానికి సరిపడా నీటిని అందించడం కోసం గ్రామంలోనే బోరు బావులను నీటి సరఫరా కొరకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనంతరం నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కీ అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామంలోని బోరుబావులను మరమ్మతులు చేస్తూ గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంకులను పైపులైన్లను పర్యవేక్షి ంచి గ్రామాలకు నీరు అందేలా చూడాలని అన్నారు. పాడై పోయిన బోరు బావులను రిపేర్ చేయడం జరుగుతుందని ఆలస్యం చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ ఫణిందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్ గ్రామ సిబ్బందితదితరులు



## వార్తా కథనంపై గీసుగొండ పోలీస్ స్పందన

### అభూత కల్పనలు నమ్మొద్దు

గీసుగొండ ప్రభాతవార్త.

గత కొన్ని రోజులుగా వివిద వార్త పత్రికల్లో , సోషల్ మీడియా వేదిక పై ఖికన్న కొడుకులేకత్తులయ్యారాఖి అనే వార్తా కథనం చక్కర్లు కొడుతున్న విషయం తెలిసినదే. వివరాలోకి వెళితేతిప్పని సమ్మయ్య , సక్కుబాయి లకు ఇద్దరు సంతానం .తిప్పని సదానందం, రవి .వీరిది మొగిలిచర్ల గ్రామం. గత 20 సంవత్సరాల నుండి సమ్మయ్య పెద్ద కుమారుడుసదానందం మొగిలిచర్ల లో కిరాయి ఇంట్లో ఉంటున్నాడు. చిన్న కొడుకు రవి అతని తల్లి దండ్రులు నెక్కొండ మండలం చంద్రుగొండలో ఉంటున్నారు. సమ్మయ్య కి మొగిలిచర్లలో ఉండబడిన 2.30 ఎకరాల భూమి గురించి గతంలో ఇద్దరి కొడుకుల మధ్య గొడవలు కాగా అట్టి భూమిని ఇద్దరికీ సమానంగా పంచి ఇవ్వడం జరిగింది.ఇది ఇలా ఉండగా తేదీ 29.12.2025 రోజున పెద్దకొడుకు సదానందం పోలీస్ స్టేషన్ వచ్చి అతనికి మొగిలిచర్లలో తన వాటాగా వచ్చిన భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుచుండగా అతని తండ్రి సమ్మయ్య, తల్లి సక్కుబాయి , తమ్ముడు రవి అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేసినాడు. ఇట్టి దరఖాస్తుపై విచారణ జరుపగా సదానందం దాఖలు చేసిన ఫిర్యాదు లో ఎటు వంటి నిజం లేదని తెలిసినది .అంతేకాక ఫిర్యాదులో తెలిపిన వ్యక్తులు ప్రస్తుతం ఇక్కడ లేనందున ఇట్టి దరఖాస్తు పై పోలీసు శాఖ తరపున చర్యలు నిలిపి వేయడం జరిగింది. గమనించవలసిన విషయం ఏమిటంటే ఎప్పుడో జరిగిన విషయాలను ప్రస్తుతం జరిగినట్టుగా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు .ప్రజలు దీన్ని గమనించాలని గీసుగొండ ఖిఎస్ హెచ్ ఓ , విశ్వేశ్వర్ తెలిపారు.

## గుడి పేటలో పశువుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ శ్వేత అంజిరెడ్డి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలంలోని గుడి పేటలో రైతులకు సంబంధించిన పశువుల షెడ్డు నిర్మాణానికి గురువారం గ్రామ సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి లు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, రైతుల పశువులకు ప్రయోజనకరంగా ఉండే ఈ షెడ్డు నిర్మాణ పనులను ఉపాధి హామీ నిధులతో చేపడుతున్నట్టు తెలిపారు, కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు అజయ్, ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్, ఈసీ మనోజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ జలపతి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జి పి కరోబార్ ప్రశాంత్ , తో పాటుబక్కయ్య గంగన్న తదితరులు పాల్గొన్నారు,

## క్రీడా దుస్తులు పంపిణీ

గార్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మండలంలోని అంజనాపురం ప్రభుత్వ పాఠశాలకు చెందిన పిల్లలకు అదే గ్రామానికి చెందిన బానోత్ కిషన్ కుమారుడు బానోత్ మంగిలాల్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశ్యంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశానన్నారు. విద్యార్థులు, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకన్ననాయక్, లక్ష్మణ్, హన్మంతు, భీముడు, చిన్న, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితునికి జైలుశిక్ష

గార్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

గార్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన ఫోక్సో కేసులో మహబూబాబాద్ జిల్లా ప్రత్యేక కోర్టు గురువారం నిందితునికి నాలుగు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.17వేల జరిమానా విదించింది. 2022లో బాదితురాలి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు గార్ల పోలీసులు ఐపిసి 363, 354(ఏ), 506, ఫోక్సో చట్టం కింద నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నిందితుడు ముల్లంపల్లి సుమంత్‌ను కోర్టు దోషిగా నిర్ధారించి న్యాయమూర్తి ఎం.డి అబ్దుల్ రఫి శిక్ష విదించారు. కేసు విచారణలో పిపి కొంపెల్లి వెంకటయ్య వాదనలు వినిపించగా, కోర్టు లైజనింగ్ అధికారిగా జీనత్, దర్యాప్తు అధికారిగా వెంకన్న, ట్రయల్స్‌లో సాయికుమార్, సీఐ రవీందర్‌లు సహకరించారన్నారు. డాక్యుమెంటేషన్ బాధ్యతలను రాజు నిర్వహించారు. నిందితునికి శిక్ష పడేలా సమర్ధవంతంగా పనిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పి శబరీష్ అభినందించారు.

## సర్పంచ్ మోహన్ కుటుంబానికి పరామర్శ

బయ్యారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మండలంలో ని జగత్రావుపేట సర్పంచ్ బానోత్ మోహన్ ఇంట్లో గురువారం తెల్లవారు జామున విద్యుత్ షాట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో విలువైన వస్తువులు ఫ్రిజ్, కూలర్, కంప్యూటర్ తదితర వస్తువులు కాలిపోయాయి. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న వెంటనే సొసైటి మాజీ చైర్మన్ మూల మధుసూదన్‌రెడ్డి సర్పంచ్ ఇంటికి వెళ్లి అక్కడ పరిస్థితిని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. కస్తూరినగరం సర్పంచ్ రవి, ఇర్సులాపురం ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్, తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు ఉన్నారు.

## మిర్చి తోటలను పరిశీలించాలని వినతి

బయ్యారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:



మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సాగుచేస్తున్న మిర్చి తోటలో మొక్కలు చనిపోతున్నాయని తమ గ్రామంలోని మిర్చి తోటలను సందర్శించాలని కృషి విజ్ఞానకేంద్రం మల్యాల ప్రొగ్రాం కోఆర్డినేటర్ దిలీప్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సందీప్, బయ్యారం వ్యవసాయ అధికారి కె.రాజు సహకారంతో మిర్చి తోటలను సందర్శించి సాగు మెలకువలు, వ్యాదుల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ఉప్పలపాడు రైతులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం: సిఐటియు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కేంద్రంలోని బీజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ పిలుపునిచ్చారు. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పార్థసారథికి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమం యూనియన్ మండల అధ్యక్షులు గుజ్జునూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జల్లే జయరాజ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, పాత 29 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేసి, మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన విరమించుకోవాలి. విబిజి రాంజీ స్కీమును రద్దు చేసి, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి. ఉపాధి హామీ కూలీలకు రోజువారీ వేతనం రూ. 600 ఇవ్వాలి. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలతో ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమ్మెలో మండలంలోని కార్మికులు, రైతులు, కూలీలు మరియు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమ, దర్గయ్య, దేవేంద్ర, సుగుణ, ఇద్దమ్మ, సోమక్క, పార్వతమ్మ, చందు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫైనాన్స్ కంపెనీలు మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు..

తొర్రూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఫైనాన్స్ కంపెనీలు మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీసీపీ జిల్లా చైర్మన్ విజయమూరి సుధాకర్ అన్నారు. ఫైనాన్స్ కంపెనీ మోసంపై మహబూబాబాద్ కు చెందిన బాధితుడు నునావత్ లచ్చు నాయక్ గురువారం డివిజన్ కేంద్రంలో విజయమూరి సుధాకర్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ కు చెందిన నునావత్ లచ్చు నాయక్ ఢిల్లీకి చెందిన హీరో ఫైనాన్స్ కంపెనీలో లోన్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 2.81 లక్షల లోన్ కు అర్హత సాధించాడు. అర్హత సాధించిన మొత్తం లబ్ధిదారుని ఖాతాలో జమ చేయాల్సి ఉండగా రూ. 2.61 లక్షలు మాత్రమే ఖాతాలో జమ చేశారు. జమ చేయడానికి ముందు ప్రాసెసింగ్ ఫీజు కింద రూ. 20 వేలు తీసుకున్నారు. అనంతరం రుణం పొందిన లచ్చు నాయక్ 4 ఈఎంఐ లకు గాను రూ. 42 వేలు ఫైనాన్స్ కంపెనీకి కట్టాడు. లోన్ పూర్తిచేసే క్రమంలో వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం రూ. 2.99 లక్షలు చెల్లించాడు. వన్ టైం సెటిల్మెంట్ చేసినప్పుడు గతంలో చెల్లించిన 4 ఈఎంఐ లు, ప్రాసెసింగ్ ఫీజు కింద రూ. 91,172 లబ్ధిదారునికి తిరిగి ఇవ్వాల్సి ఉన్నా అవి ఇవ్వకుండా కంపెనీ మోసగించింది. వన్ టైం సెటిల్మెంట్ లో వడ్డీ భారం తగ్గాల్సి ఉన్న అదేమీ లేకుండా వడ్డీ భారం మోపి మోసగించారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫైనాన్స్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి వినియోగదారులను మోసగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మోసపోయిన వినియోగదారులకు కంపెనీ నుంచి నష్టపరిహారం అందే విధంగా చూస్తామన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు : ఏవో

నర్సింహులపేట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పంట సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే పంట మేలుకొలు పాటిస్తే అధిక దిగుబడులతోపాటు లాభాలు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని యాసంగిలో సాగుచేసిన వరి బొబ్బర్ల పంటలను పరిశీలించి ప్రస్తుతం యాసంగి వరి పంటలో నర్సరీ దశ నుంచి పిలక దశలో ఉన్నదని వరి నాట్లు వేసిన తర్వాత చౌడు సమస్య అధికంగా ఉన్నందున పంట పెరుగుదల తగ్గి మొక్కలు ఎండిపోవడం జరుగుతుందని బొబ్బెర పంట పుష్పదశలో పేనుబంక నియంత్రణ చాలా అవసరమని వీటి పంట నివారణకు రైతులు సంబంధిత మందులు వేయాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మోనిక రైతులు భక్తి రెడ్డి నాగరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పూలే, అంబేద్కర్ అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం.

శాయంపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

బహుజన సాహిత్య అకాడమి(బి ఎస్ ఏ)ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, ఎ.పి.జె. అబ్దుల్ కలాం, సేవారత్న, సాహిత్య రత్న, ఉత్తమ సర్పంచ్, విద్యారత్న, ఉమెన్ లీడర్‌షిప్ అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం పలికినట్లు అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ తెలిపారు. 2026 మార్చి 15న తిరుపతిలో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమి 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు పూలే-అంబేద్కర్ భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు, ప్రజా ఉద్యమకారులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేయదలచిన వారు న్యూ శ్రీ ఫ్లెక్స్ ప్రింటింగ్, హనుమకొండ చౌరస్తా లేదా 99899 49653 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



## ఇసుక ట్రాక్టర్లు సీజ్ : ఎస్సై. చిర్ర రమేష్ బాబు

నెల్లికుదురు, జనవరి 5, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి ఆకేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు. గురువారం మాట్లాడుతూ...... అక్రమ వేసుకుని తరలిస్తున్నారని సమాచార మేరకు పోలీసులు తనిఖీ నిర్వహించగా ఐదు ట్రాక్టర్లను పట్టుకున్నామని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్లు ఐనా 1. జలక ఉమేష్ 2. పెరుమండ్ల సంజీవ 3. పట్నాల యకన్న 4. పెరుమండ్ల కిరణ్ 5. భూక్యా రమేష్ 6. దాసరి వీరయ్య 7. జల్ల ప్రవీణులపై 7 గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# తొర్రూరు వార్త

## రోడ్డు బాగు చేయించిన సర్పంచ్ మీటు నాయక్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

రాముతండా గ్రామపంచాయతీ పరిధిలోని మాసుకుంట తండా కు వెళ్ళే మార్గం పూర్తిగా పాడైపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్న



విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ భూక్య మీటూ నాయక్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన సర్పంచ్ గురువారం నాడు మొరం పోయించి గ్రామస్తుల సమక్షంలో బాగు చేయించడం జరిగింది. మాసుకుంట తండా కు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచని స్థితిలో ఉండి కనీసం ప్రధాన రోడ్డును ఇప్పటివరకు ఎవరూ బాగు చేయని పరిస్థితిలో మరమ్మత్తులు చేసిన సర్పంచుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరావత్ హీర్యా, వార్డు సభ్యులు మాంజ, తండా పెద్ద మనిషి ధరావత్ ఆల్య, బానోతు నరేష్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి కొరత రాకుండా చూసుకోవాలి

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

వేసవి సమీపిస్తున్న క్రమంలో ఇనుగుర్తి మండలంలోని అన్ని గ్రామాలు, తండాలలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో బండారి పార్థసారథి అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు నీటి ఎద్దడి, ఇందిరమ్మ ఇండ్లు, ఎన్ఆర్ఈజీఎస్, నర్సరీల నిర్వహణపై ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటూనే ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్డు, ఇంకుడు గుంతల నిర్మాణం చేసేలా చూడాలన్నారు. ఉపాధి పనుల్లో గ్రామ గ్రామాన 100 మంది కూలీలకు తక్కువ కాకుండా పనులు కల్పించాలని పేర్కొన్నారు. నర్సరీలలో గతంలో ఉన్న మొక్కలకు నిరంతరం నీరు అందిస్తూనే కొత్త విత్తనాలను విత్తేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో దీప్ల, పంచాయతీ కార్యదర్శులు బొమ్మెర వాణి, గండు అనిల్ కుమార్ గౌడ్, లక్ష్మీ కాంత్, జాఫర్, వినోద్, సారిక, రాజేష్, ముఖేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతి కార్మికుల సమ్మె నోటీసు

*గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

ఈనెల 12న చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మండలంలోని గ్రామపంచాయతి కార్మికులు కూడా పాల్గొంటున్నట్లు గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండలశాఖ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు జారీ చేసారు. ఈమేరకు గురువారం యూనియన్ ప్రతినిధులు ఎంపిడిఓ సత్యనారాయణకు సమ్మె నోటీసు అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పని చేస్తున్న పంచాయతి కార్మికులకు ప్రభుత్వాలు ఇస్తున్న అరకొర వేతనాలతో బ్రతుకు భారంగా మారిందన్నారు. అవికూడా ప్రతి నెల కాకుండా రెండు మూడు మాసాలకొకసారి చెల్లిస్తున్నారన్నారు. ఇప్పుడిస్తున్న వేతనాలతో కనీసం కుటుంబ అవసరాలు తీర్చుకోలేని దుస్థితి పంచాయతి కార్మిక కుటుంబాలు అనుభవిస్తున్నారన్నారు. పంచాయతి కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు చెల్లించాలని, పిఎఫ్, బీమా సదుపాయం అందించాలని, పంచాయతి సిబ్బందిని రెండవ పిఆర్‌సి పరిధిలోకి తీసుకురావాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేయాలని, ఉద్యోగ భద్రతతో పాటు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్ కింద రూ.5 లక్షలు అందజేయాలని డిమాండ్ చేసారు. సమస్యల పరిష్కారం కొరకు సార్వత్రిక సమ్మెలో కార్మికులందరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా, మండల అధ్యక్షులు ఎండి మొహినొద్దీన్, బత్తుల వెంకటయ్య, ఎ సత్యనారాయణ, తిరుపతమ్మ, పురుషోత్తం పాల్గొన్నారు.



## పగిడిద్దరాజుకు తిరుగు బోనం

*గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాయకులగూడెంలోని పగిడిద్దరాజు ఆలయం వద్ద గురువారం తిరుగు బోనం వేడుక నిర్వహించారు. వట్టెవాగు మహాజాతర సందర్భంగా పగిడిద్దరాజును జగన్నాయకులగూడెం నుండి గత నెల 28న వట్టెవాగు జాతర ప్రాంగణానికి తరలించారు. కాగా జాతర ముగిసిన తర్వాత అక్కడి నుండి తిరిగి పగిడిద్దరాజును 31న జగన్నాయకులగూడెంలోని గుడికి తరలించారు. జాతర తర్వాత ఆదివాసీ సాంప్రదాయ ప్రకారం తిరుగువారం పండుగ చేసుకునే ఆనవాయితీలో భాగంగా బుధవారం వట్టెవాగు జాతర వద్ద తిరుగువారం పండుగ జరపగా జగన్నాయకులగూడెంలో పగిడిద్దరాజుకు కూడా గురువారం భక్తులు బోనాలతో నైవైద్యాలు సమర్పించారు. గ్రామ సర్పంచ్ సోలం రాధసాగర్ ఈ వేడుకలో ముందు నిలిచి బోనం సమర్పించారు. తమ గ్రామంపై పగిడిద్దరాజు ఆశీస్సులు ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో దొర, పటేల్ పెనక దేవేందర్, తాటి శ్రీను, కోరం రమేష్, పెనక వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్



పెనక రాంమూర్తి, వార్డు సభ్యులు ప్రమీల, వడ్డెలు పాపయ్య, రవి పాల్గొన్నారు.



## అంగరంగ వైభావంగా పగిడిద్దరాజు నాగవెల్లి

*గంగారం పిబ్రవరి 5,ప్రభాతవార్త*

మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర అనంతరం జరిగే తిరుగుఘట్టం పగిడిద్దరాజు నాగవెల్లి జాతర పునుగొండ్ల గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహించే జాతరలో మేడారం మహా జాతర ఆధ్యాత్మికంగా సంపూర్ణమవుతుందని గిరిజనులు విశ్వసిస్తున్నారు మేడారం మహా జాతర ముగిసిన వెంటనే వరుడుగా వెళ్లిన పగిడిద్దరాజు మరువెల్లిగా తిరిగి స్వగ్రామం చేరుకోవడం గిరిజన సంప్రదాయం,మూడు రోజులుగా నిర్వహించే జాతర లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం నుంచి పునుగొండ్లలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి ప్రధాన పూజారులు పెనక బుచ్చి రాములు, పెనుక సురేందర్ పెనుక రాజేశ్వర్ పెనక రామస్వామి, పెనుక పురుషోత్తం సహా పెనక వంశీయుల ఆధ్వర్యంలో రెండో రోజు పూజ కార్యక్రమాలు, వనం నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చే ఘట్టాన్ని అత్యంత రహస్యంగా పవిత్రంగా నిర్వహించారు పోనుగొండ్ల గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం డప్పుసప్పులతో, డోలి వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ శివసత్తుల పునకాలతో పొర్లు దండాలు, పెట్టుకుంటూ ఊరేగింపుగా తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్టించారు జాతర ప్రారంభంతో పూనుగొండ్ల ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది మండల ప్రజల తో పాటు చుట్టుపక్కల మండలాలు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు జాతర సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలతో అలంకరించారు మూడు రోజులపాటు కొనసాగనున్న,జాతర రెండో రోజు స్వామి అమ్మవార్ల ఊరేగింపు గంగ స్నానం ఘట్టాలు జరిగాయి నేడు శుక్రవారం మూడో రోజు ఉదయం నుంచి భక్తులు మొక్కులు చెల్లించి సాయంత్రం స్వామిని వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుంది జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది దీనితో ఫోనుగొండ్లలో జాతర ప్రాంగణం లో వివిధ దుకాణలు వెలిసాయి దీనితో పునుగొండ్లలో పండుగ వాతావరణం నెలకొంది

## ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం

*గూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త*

తండ్రి అకాల మరణం చెందగా అతని కూతురుకు ఉన్నత చదువుల నిమిత్తం తమకు చేతనైన రీతిలో సాయమందించాలని తలంచిన గ్రామస్తులు కొందరు పలువురి సహకారంతో సేకరించిన మొత్తాన్ని ఆ కుటుంబానికి అందజేసిన సంఘటన మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బెజ్జం లక్ష్మయ్య గతనెల 16న అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు, కూతురు విన్యశ్రీ చదువులు అర్థాంతరంగా ఆగిపోకుండా ఉండేందుకు ఆయన మిత్రులు



దాతల సహాయాన్ని అర్థించారు. ఈ విధంగా సేకరించిన మొత్తం రూ.లక్ష కాగా ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో భూక్య చందర్, సన్నూరి శ్రీనివాస్, నర్ర కుమార్, మెంద్రాతి సర్దార్, తవ్వల జయపాల్, ఎండి సల్మాన్, గాంధి వెంకన్న, చిలుకూరి వెంకన్న, ఇస్లావత్ పాండ్య, వేముల రవీందర్, పట్టాభి మల్లేష్‌లతో పాటు మధు, శ్రీను, విజయ్, లక్ష్మన్న, అంబరీష, వీరన్న, విక్రం, సతీష్, ఇమామ్, శ్రీకాంత్, స్నేహకుమార్ పాల్గొన్నారు.

## విషాద ఘటన ఉరివేసుకొని వ్యక్తి మృతి

*భీమదేవరపల్లి: ఫిబ్రవరి 5 (ప్రభాతవార్త)*

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో గురువారం ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ముల్కనూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కుమార్ (36) గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ తీవ్ర మనస్థాపానికి గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో తన వ్యవసాయ భూమిలోని వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.ఈ



ఘటనపై మృతుని తల్లి కొత్తపల్లి రాజమ్మ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని,ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## ఓరుగల్లు వైభవాన్ని చాటే శివత్వంఏనుగుల రాకేష్ రెడ్డి

*ఫిబ్రవరి 05 ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

ఓరుగల్లు వైభవాన్ని చాటే విధంగా, శివతత్వాన్ని చాటే విధంగా ప్రతీ ఏటా ఏనుగుల రాకేష్ రెడ్డి సారథ్యం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ, హయగ్రీవ చారి గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక 1సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమ కరపత్రికను గురువారం హరిత హోటల్ లో భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు, బ్రహ్మశ్రీ శేషు అయ్యగారు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ జైపాల్ రెడ్డి సమక్షంలో విడుదల చేశారు. శ్రీ శేషు అయ్యగారుమాట్లాడుతూ ఓరుగల్లు ఒక ఆధ్యాత్మిక కేంద్రం, ఇక్కడ ఒకటే నగరంలో పంచాత్మక లింగాలు ఉన్నాయని ఈ విశిష్ఠత దేశం మొత్తంలో ఒక ఓరుగల్లుకు మాత్రమే ఉంది.ఓరుగల్లు లో పుట్టిన ప్రతీ బిడ్డలో ఏదో ఒక ప్రాధాన్యత ఉంటుంది. అది ఈ మట్టిలో పుట్టిన ప్రతీ బిడ్డకు సహజ సిద్ధంగా లభిస్తుంది.ఈ విశిష్ఠతను ప్రపంచానికి చాటి చెప్పడం కోసం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నం దిగ్విజయంగా సాగడానికి ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి. అందరి సహకారం కూడా తోడవ్వాలని పిలుపునిచ్చారు.ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..ఓరుగల్లు ఒక ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రం, ఇక్కడ ఎన్నో కళలు ఫరీడవిల్లాయి. దాశరథి, కాళోజీ లాంటి కవులెందరో పుట్టిన నేల ఇది.400 ఏళ్లపాటు కాకతీయ రాజదానిగా విలసిల్లిన ఈ నగరం శివతత్వానికి కేంద్రం. కాబట్టి, ఈ ప్రాంత విశిష్ఠతను చాటి చెప్పడం కోసం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం గత 6 ఏళ్లుగా నిర్వహిస్తున్నాం.ఈ కార్యక్రమం కేవలం ఇండస్ ఫౌండేషన్ శివరాత్రి కార్యక్రమం కాదని ఈ రోజు ఇది ఓరుగల్లు ఉత్సవం, కాకతీయుల ఉత్సవంగా మారిందని, ప్రజలంతా ఇది మన ఉత్సవం అని అక్కున చేరుకున్నారని అన్నారు. ప్రతీ ఏడాది లాగే అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రూపాలతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శివపార్వతీ కళ్యాణంతో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది.శ్రీ రాధామణోహర్ దాస్ ప్రవచనంపద్మశ్రీ కిన్నెర మిగిలయ్య కిన్నెర కళారూప ప్రదర్శదేశపతి శ్రీనివాస్ సాహిత్య కళా వైభవ సందేశం ఆర్పి పట్నాయక్ గారి స్వరాభిషేకంశశిధర శర్మ శాస్త్రీయ సంగీతం, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్, కొదారి శ్రీనివాస్ గార్ల జానపద జాతర తో పాటులింగోద్భవ సమయంలో సప్తహారతీపేరణీ శివతాండవం తో పాటు ప్రతీ ఏడాది లాగే ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా, సేవా, పర్యావరణ, ఇత్యాది రంగాల్లో నిస్వార్థ సేవలందించిన ఉత్తములకు కాకతోయ పురస్కారం కూడా ప్రధానం చేస్తామని తెలిపారు. కావున ఓరుగల్లు ప్రజలంతా ఈ నెల 15 న ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో పాల్గొని తరించాలని ఆహ్వానించారు. విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఓరుగల్లులో ఎక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హిందుత్వ వేడుకలు జరిగినా విశ్వహిందూ పరిషత్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు.భారత దేశం సనాతన ధర్మానికి పుట్టినిల్లు, అందులో మన ఓరుగల్లు శివరత్వానికి ఆధ్యాత్మికతకు పేరుగాంచింది.మన ఓరుగల్లులో ఎక్కడ తవ్వినా శివ లింగాలు బయటపడతాయి. అంతటి విశిష్ఠత గలది మన ప్రాంతం.ఆ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడానికి ఇండస్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. ఇలాగే ఇంకెన్నో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆర్జిల్లా కార్యదర్శి ఎలగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్, ప్రముఖ యోగ గురువు పోషాల శ్రీనివాస్, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, మహాశివరాత్రి కార్యక్రమ నిర్వాహకులు కత్తుల అభిషేక్, సుకాంత్, దీపక్, అఖిల్ రెడ్డి, అయినవోలు సర్పంచ్ గడ్డం రఘువంశి, సోమదేవరపల్లి సర్పంచ్ కృష్ణమూర్తి, కొమురయ్య, కొడారి రవి, సుమన్ గౌడ్, గువ్వ రాజేష్, రవీందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, వంశీ, రాజేందర్, పిన్నింటి విజయ్, వైనాల నరేష్, బోడ విజయ్, లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ వీరంగం

**ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ పై**

**బండ బూతులు**

**పోలీసోడితోనే నాటకాలా**

**అంటూ వార్నింగ్**

**ఎమ్మార్వో సాక్షిగా సిబ్బంది పై**

**బెదిరింపులు**

**స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు**

**చేసినట్లు సమాచారం**



వరంగల్ క్రైం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

నేను పోలీసును చెప్పింది చేయాలే తప్ప ఎదురు చెప్పకూడదు. ప్రభుత్వం నియమాల కంటే ముందే పని కావాలి లేకుంటే అంతు చూస్తాను. ఆలస్యానికి కారణం వినకుండానే లం.. అంటూ అధికారులపై దౌర్జన్యం. ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీలో అప్లై చేసి రెండు వారాలకే ఆలస్యం అయ్యిందని ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ పై ఓ ఏఆర్ కానిస్టేబుల్ చిందులేసిన ఘటన ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి జనవరి 19న మండ స్రవంతి భర్త చనిపోవడంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అప్లై చేశారు. భాధితురాలుకు బంధువు అయినా ఓ హెడ్ కానిస్టేబుల్ పైరవీకోసం వచ్చాడు. అంతకు ముందే కాల్ చేసి కూడా ఫోన్ లో మాట్లాడి దమ్కీ ఇచ్చాడు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ అప్లై చేసిన రోజు నుండి 30 పని దినాల్లో సర్టిఫికెట్ జారీ చేయాలనీ ప్రభుత్వం నియమం ఉంది. సర్టిఫికెట్ అప్లై చేసిన జనవరి 19 నుండి ఫిబ్రవరి 5 గురువారం వరకు 22రోజుల్లో రెండు ఆదివారాలు, ఒక 26జనవరి, సమ్మక్క సారక్క పండగ సంబంధించి రెండు రోజులు 5రోజులు సెలవు దినాలే పోయాయి. మేడారం జాతరకు రెవెన్యూ సిబ్బంది నాలుగు ఐదు రోజులు డ్యూటీ పై వెళ్లారు. తహసీల్దార్ వారం సెలవు పై అజ్మీర్ మొక్కులకోసం వెళ్లారు. ఈ 22రోజుల్లో రెవిన్యూ సిబ్బందికి వారం రోజులు కూడా అందుబాటులో లేవు. అయినా పోలీస్ అధికారి కావడంతో నెల రోజుల గడువు ఉన్న సర్టిఫికెట్ వారంలో పూర్తి చేసి ఇంకో రోజులో అప్పజెప్పడానికి ప్రయత్నం చేయడానికి రెడీ చేశారు. ఈలోపే పోలీస్ అనే అహంకారంతో ఫోన్ లో లం.. అంటూ భాషను వాడడం గురువారం నేరుగా సమాధానం వినకుండా బూతు పురాణం అందుకోవడం కార్యాలయంలో చర్చ నీయంసంగ మారడం సిబ్బంది భయ భ్రాంతులకు గురి కావడం జరిగింది. సర్టిఫికెట్ జారీలో ఆలస్యం అయినా ఏమైనా డిమాండ్ చేసినా తహసీల్దార్ కు ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. సిబ్బంది పై జరిగిన పంచాయతీ ఎమ్మార్వో దగ్గరకు వచ్చిన కానిస్టేబుల్ అహం తగ్గక పోవడమే కాకుండా తహసీల్దార్ ఎదుటే గంటకు పైగా వాగ్వాదానికి దిగాడు. అంతే కాకుండా బెదిరింపులకు పాల్పడడం రెవిన్యూ సిబ్బందికి కార్యాలయానికి వచ్చిన ప్రజలకు ఏం చేయాలో అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. అప్పటి వరకు చూస్తున్న జనాలు కానిస్టేబుల్ పై విరుచుకు పడడంతో సదరు కానిస్టేబుల్ సిబ్బందికి క్షమాపణ చెప్పడం కోసమెరుపు. అయోమయానికి గురైన సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# సీఎం పర్యటన నేపథ్యంలో సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,**

**జిల్లా ఎస్పీ సంకీర్త్**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీఎం పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్, అగ్నిమాపక, దేవాదాయ, డిఆర్డీఓ, ఎక్సైజ్, ఆర్‌డబ్ల్యూఎస్, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీఎం పర్యటన సందర్భంగా శాఖల వారిగా నిర్వర్తించాల్సిన విధులపై దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి, శాఖల వారీగా కేటాయించిన బాధ్యతలను వివరించారు. హెలిప్యాడ్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కోటంచ, చెల్పూర్ రెండు హెలిప్యాడ్‌ల వద్ద అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం కొడవటంచలో సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని తెలిపారు. చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే సభా ప్రాంగణం వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెల్పూర్ లో పబ్లిక్ మీటింగ్ జరిగే ప్రాంతంలో ఆయుష్ ఆసుపత్రిలో సేఫ్ హౌస్, అలాగే మీటింగ్ ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి శాహెలిప్యాడ్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన చోట్ల బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రవాణా శాసీఎం కాన్వాయ్‌కు అవసరమైన వాహనాల ఏర్పాటు, సీఎం ప్రయాణానికి వినియోగించే వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు, అనుభవజ్ఞులైన డ్రైవర్ల నియామకం చేయాలని స్పష్టం చేశారు. దేవాదాయ శాకొడవటంచ ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, వీఐపీల ప్రోటోకాల్, పురోహితుల నియామకం చేయాలని సూచించారు. కొడవటంచ ఆలయ ప్రాముఖ్యత తెలియజేసేలా వివరమైన నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో మన జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులకు సీఎం పర్యటన సమాచారం తెలియజేయాలని తెలిపారు. పబ్లిక్ మీటింగ్ ప్రాంగణంలో సైన్ బోర్డులు, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది, వీఐపీ పాసులు, వాహన పాసుల జారీపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ శ్వేత, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో కౌన్సిలర్ల నియామకం కోసం చర్యలు



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం యుజీసీ మార్గదర్శకాల ప్రకారం, విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్య మద్దతు వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా, కాకతీయ విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాలల బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులకోసం కౌన్సెలర్ల నియామకానికి చర్యలు ప్రారంభించింది. వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సర్క్యులర్ విడుదల చేశారు. సోషియాలజీ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎం.స్వరంలత, చైర్మన్, సభ్యులుగా సైకాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ సంపత్‌రెడ్డి, డాక్టర్ పి.మాలతీ, అకాడమిక్ విభాగ సహాయ రిజిస్ట్రార్ – మెంబర్ కన్వీనర్‌గా ఉన్నారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో వీరికి దశ, దీశా నిర్దేశనం చేశారు. ఈ సదుపాయాన్ని బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు.



# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాత ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పురపాలక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించిన రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తూ టి-పోల్ పోర్టల్ ద్వారా ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు 104 మంది, ఏపిఓలు 104, ఓపిఓలు 312 మందికి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు సంబంధించి 86 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలి

**డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ దేవేందర్**

కాటారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ప్రాదమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాటారం మరియు అంబటిపల్లి



పీహెచ్ సీ ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్లకు, ఏ ఎన్ ఎంలకు ఎన్ సీ డీ నర్సింగ్ ఆఫీసర్స్ కు సూపెర్వైసోర్ ఆఫీసర్లు, ఎన్ సీడీ ప్రోగ్రాం పై రివ్యూ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రివ్యూ లో భాగంగా ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 30 సంవత్సరాల పైబడిన వారి అందరికీ క్షేత్రస్థాయిలో బిపి షుగర్ పరీక్షలు చేసి సకాలంలో ఆన్లైన్ చేయాలని అలాగే డాక్టర్లు సకాలంలో పుట్ ఆన్ ట్రీట్మెంట్ పెట్టాలని సూచించారు. ఎవరైతే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించలేని వారు రాబోయే రెండు మాసాలలో వారు లక్ష్యాలను అధిగమించాలని లేనిచో కమిషనర్ శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. సమావేశంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ మోనిక అంబటిపల్లి ప్రాథమిక వైద్య కేంద్ర అధికారి డాక్టర్ కళ్యాణి డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లింగారెడ్డి మురళీధర్, ఎన్సిడి కన్సల్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ రివ్యూ లో భాగంగా ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 30 సంవత్సరాల పైబడిన వారి అందరికీ క్షేత్రస్థాయిలో బిపి షుగర్ పరీక్షలు చేసి సకాలంలో ఆన్లైన్ చేయాలని అలాగే డాక్టర్లు సకాలంలో పుట్ ఆన్ ట్రీట్మెంట్ పెట్టాలని సూచించారు. ఎవరైతే నిర్దేశిత లక్ష్యాలను అధిగమించలేని వారు రాబోయే రెండు మాసాలలో వారు లక్ష్యాలను అధిగమించాలని లేనిచో కమిషనర్ శాఖ పరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.

